Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 180 విశాఖపట్నం, 28 ఏప్రిల్ 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో విడుదల చేసిన జగన్



వైఎస్ఆర్‌సీపీ మేనిఫెస్టోను పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేశారు. తాడేపల్లిలోని వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మేనిఫెస్టోను ఆవిష్కరించారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం దాకా అమలు చేయడం జరిగిందన్నారు జగన్. మేనిఫెస్టోను పవిత్ర బైబిల్, ఖురాన్, భగవద్గీతగా భావించి అమలు చేస్తున్నామన్నారు. ఇతర పార్టీల్లాగా అలవికాని హామీలు, ఆచరణ సాధ్యం కాని పథకాలకు తమ మేనిఫెస్టోలో చోటు లేదన్నారు జగన్. అక్కాచెల్లెమ్మలకు, అవ్వాతాతలకు, రైతులకు, కార్మికులు, యువత, విద్యార్థులకు మేనిఫెస్టోలో సమాన ప్రాధాన్యత కల్పించామన్నారు.

ఉన్న పథకాలకు కొనసాగిస్తూ ఇచ్చే నిధుల పెంచుతూ, సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసేలా మేనిఫెస్టో రూపకల్పన చేశామన్నారు. అమ్మఒడి, పెన్షన్లు, రైతు భరోసా, చేదోడు నిధులను పెంచారు. అలాగే యువతకి ఉపాధి అవకాశాలపైనా ప్రత్యేక ఫోకస్ పెట్టామన్నారు. అమలు చేయలేని హామీలిచ్చి ఆపేసేకంటే.. చేసేది స్పష్టంగా ప్రజలకు చెప్పే అజెండాతో మేనిఫెస్టోను ప్రకటిస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తెలిపారు. ప్రజల నమ్మకాన్ని ఒమ్ముకాకుండా అన్ని వర్గాలు అదరించేలా మేనిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు. మేనిఫెస్టోలో లేని అంశాలను సైతం అమలు చేస్తామన్నారు.

చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో ఒక్క హామీ అన్న అమలు చేశారా? అని జగన్ ప్రశ్నించారు. ముఖ్యమైన హామీలతో చంద్రబాబు సంతకం పెట్టి గతంలో ఇదే కూటమి ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. గతంలో ఉన్న రుణమాఫీ, డ్వాక్రా రుణాలను చంద్రబాబు ఎగ్గొట్టారన్నారు. సింగపూర్‌ను మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని, ప్రతీ

(మిగతా 2లో)

## పింఛన్ల పంపిణీపై ఏపీ ప్రభుత్వానికి ఈసీ ఆదేశాలు




**అమరావతి:** పింఛన్ల పంపిణీపై ఏపీ ప్రభుత్వానికి ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కోడ్ అమలు దృష్ట్యా లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరింది. పింఛన్ సహా నగదు బదిలీ పథకాలకు అనుసరించాల్సిన మార్గదర్శకాలను మార్చి 30న జారీ చేసినట్లు వెల్లడించింది. ఆ మార్గదర్శకాలను వాస్తవిక దృష్టితో ఆలోచించి అమలు చేయాలని సీఎస్ జవహర్‌రెడ్డికి తేల్చిచెప్పింది. పంపిణీకి శాశ్వత ఉద్యోగులను వినియోగించుకోవాలని స్పష్టం చేసింది. పింఛన్ల ఇంటింటి పంపిణీకి వాలంటీర్లకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ ఉద్యోగులను వినియోగించుకోవాలని ఈసీ ఆదేశించింది.

పింఛన్ల అందజేతలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై చాలా ఫిర్యాదులు వచ్చాయని ఈసీ పేర్కొంది. లబ్ధిదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురైనట్లుగా తమ దృష్టికి వచ్చిందని తెలిపింది. ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా పంపిణీతో పాటు ఉద్యోగుల ద్వారా అందజేయవచ్చని గత మార్గదర్శకాల్లో చెప్పినట్లు వెల్లడించింది. లబ్ధిదారులకు అసౌకర్యం కలగకుండా, ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సీఎస్ జవహర్‌రెడ్డికి సూచించింది.

## హాస్టల్ కార్యాలయాన్ని పరిశీలించిన వీసీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాల హాస్టల్ కార్యాలయాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శనివారం ఉదయం సందర్శించారు. కార్యాలయ నిర్వహణ, ఫైల్స్ ఏర్పాటు, ఆటోమేషన్, డైలీ రిపోర్ట్ తయారీ, మెయింటెనెన్స్ చేస్తున్న విధానం తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. హాస్టల్ ఆదాయం, ఖర్చులు తదితర వివరాలు చీఫ్ వార్డెన్ ఆచార్య ఏ.కె.ఎం పవార్ వివరించారు. హాస్టల్‌లో విద్యార్థులకు ఉపయుక్తంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు.

## సత్యవాడ సోదరీమణులకు మాతృవందనం పురస్కారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, సీతాస్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో నగరానికి చెందిన సత్యవాడ సోదరీమణులకు మాతృవందనం పురస్కారం అందజేశారు. పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు చేతులమీదుగా పురస్కారం ప్రదానం చేస్తూ సత్యవాడ సోదరీమణుల సాహిత్య ప్రతిభను కొనియాడారు. పలువురు సాహితీవేత్తలు, ఆకాశవాణి సిబ్బంది, నగర ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సత్యవాడ సోదరీమణులు 50 సంవత్సరాలుగా తెలుగు సాహిత్యంలో అనేక రచనలు చేసి పాఠకుల మన్ననలు చూరగొన్నారు. అనేక కథలు, కవితలు రచించారు. మాతృవందనం పురస్కారం స్వీకరించడం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని సత్యవాడ సోదరీమణులు ఆనందం వ్యక్తం చేశారు.




నీ మొహం.. యాభై మందిని పెండ్లి చేసుకొమ్మని కాదు!

## ముస్లింల రిజర్వేషన్లపై వివాదాలు వద్దు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ముస్లిం లకు అమలవుతున్న రిజర్వేషన్లపై వివాదాలు వద్దని వుడా మాజీ చైర్మన్, ఎమ్మెల్యే,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. ఎ. రహమాన్ అన్నారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లిం లకు అమలవుతున్న నాలుగు శాతం రిజర్వేషన్లు మతపరమైనవి కావన్నారు. మతం స్వగతమని ముస్లింల్లో కొన్ని వర్గాలకు ఈ రిజర్వేషన్లు అమలవుతున్నా యని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈ రిజర్వేషన్లపై తన అభిప్రాయాన్ని చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.ముస్లింల రిజర్వేషన్లు తొలగిస్తామని చంద్రబాబు చెప్పగలరా అని ప్రశ్నిం చారు. ముఖ్యంగా కేంద్రంలో అటల్ బిహారీ వాజ పేయి ప్రభుత్వం తర్వాత ముస్లింల పట్ల కొంత ఉదాసీనత వ్యక్తమవుతోందని ఇది మంచి విధానం కాదన్నారు. కామన్ సివిల్ కోడ్ విష యంలో ప్రధాని నరేంద్ర మోడీ ముందుకు వెళ్ల డం తగదన్నారు గల్ఫ్ దేశాల పర్యటనలో మోడీ ముస్లిం దేశాల నేతలతో చెట్టాపట్టా లేసుకుని తిరుగుతారని ఇండియా విషయానికి వచ్చేట ప్పటికీ వ్యతిరేక భావనతో ఉంటారని అన్నారు. మతమేదైనా అందరం భారతీయులమేనని పేర్కొన్నారు.

పాలకులు అందరి పట్ల సమన్యాయంతో ఉండాలని తెలిపారు.గత ఐదేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్నీ రంగాల్లోనూ అభివృద్ధి చెందిందని అభివృద్ధి సూచీలో 11 నుండి 4వ స్థానంకు చేరుకున్నట్లు చెప్పారు.సేవా రంగంలో ఎనిమిది నుండి ఒకటో స్థానంకు చేరుకున్నట్లు తెలిపారు.వ్యవసాయంలో 26నుండి 8వ స్థానానికి చేరుకొన్నట్లు తెలిపారు.పారిశ్రామిక అభివృద్ధిలో అద్వితీయమైన ప్రగతి సాధించినట్లు పేర్కొంటూ 2లక్షల 46 వేల కోట్లతో జగన్మోహన్ రెడ్డి హయాంలో పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. బస్సు యాత్ర తర్వాత రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పవనాలు బలంగా వీస్తున్నాయని పేర్కొన్నారు. తాము మళ్లీ అధికారాన్ని చేపట్టబోతున్నట్లు డాక్టర్ రహమాన్ చెప్పారు ఈ సమావేశంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు, షరీఫ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి బాబ్జి పాల్గొన్నారు.

## వందశాతం ఓటింగే లక్ష్యంగా పని చేయాలి: జేసీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వందశాతం ఓటింగే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని, ఓటర్లలో విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత ఎన్నికల అధికారులను తూర్పు నియోజకవర్గ ఆర్.వో., జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సూచించారు. అన్ని వర్గాల వారినీ భాగస్వామ్యం చేస్తూ గతం కంటే ఎక్కువ పోలింగ్ శాతం నమోదయ్యేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం స్థానిక ఉడా పార్కులో జాయింట్ కలెక్టర్ యోగాసనాలు వేశారు. అందరిలో స్ఫూర్తి నింపే ప్రయత్నం చేశారు.

ఈ సందర్భంగా అక్కడకు విచ్చేసిన అధికారులను, ఓటర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని అంశాలను ఓటర్లు తెలుసుకోవాలని, చైతన్యం కలిగి ఉండాలని హితవు పలికారు. ఓటరు హెల్ప్ లైన్, సాక్షం, సువిధ యాప్ల వినియోగం గురించి తెలిపారు. పోటీ చేసే అభ్యర్థుల వివరాలను తెలుసుకునేందుకు ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ను అనుసరించాలని సూచించారు. ఈ ఎన్నికల్లో వందశాతం ఓటింగ్ నమోదుకు అటు అధికారులు, ఇటు ఓటర్లు కలిసి రావాలని పిలుపునిచ్చారు. మే 13న జరిగే పోలింగ్ లో అందరూ భాగస్వామ్యం కావాలని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం అధికారులు, ఓటర్లతో కలిసి ఉడా పార్కులో వివిధ యోగాసనాలు వేసి ఓటర్లలో చైతన్యం నింపారు.

తూర్పు నియోజకవర్గ ఎన్నికల అధికారులు, స్వీప్ నోడల్ అధికారులు, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం
కాంచీపురం, తమిళనాడు
2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్‌లపై అవగాహన సదస్సు
వేదిక : శ్రీ శంకరమఠం, ద్వారకానగర్, విశాఖపట్నం
తేది : 28-04-2024 ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు

కోర్సులు : బి.ఇ/బి.టెక్ (ఫుల్‌టైమ్)
బి.ఇ. కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్, బి.ఇ సివిల్ ఇంజనీరింగ్, బి.ఇ. ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, బి.ఇ. ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, బి.ఇ. మెకానికల్ ఇంజనీరింగ్, బి.ఇ. మెకాట్రానిక్స్ ఇంజనీరింగ్.



(బి.టెక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ & మెకానికల్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, త్రిడి ప్రింటింగ్, ఎలక్ట్రిక్ వెహికల్స్, రోబోటిక్స్). సెన్సార్ టెక్నాలజీలలో హానర్స్/మైనర్ డిగ్రీ విద్య

విద్యార్హత : ఇంటర్మీడిట్/తత్ సమాన విద్యార్హత.

గమనిక : శ్రీ కంచికామకోటి ఘటిక స్థానం వారి సారధ్యంలో శ్రీ చంద్రశేఖర విశ్వ మహా విద్యాలయం ఉపకులపతి (వైస్ ఛాన్సలర్) డాక్టర్ జి.శ్రీనివాస్‌గారు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు గల సందేహాలను నివృత్తి చేస్తారు. ఎంసెట్‌తో సంబంధం లేకుండా నేరుగా ఇంజనీరింగ్‌లో అడ్మిషన్ పొందాలనుకునేవారు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరడమైనది.

వివరములకు శ్రీ యామిజాల నరసింహామూర్తి
చీఫ్ కో-ఆర్డినేటర్ మొబైల్ : 9912626900

(మొదటి పేజీ తరువాయిలు)

## వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో విడుదల చేసిన జగన్

నగరంలోనూ హైటెక్ సిటీ లాంటివి సాఫ్ట్‌వేర్ కంపెనీలు తీసుకువస్తామని అబద్ధాలు చెప్పారన్నారు. కనీసం ప్రత్యేక హెూదా అంశాన్ని కూడా పట్టించుకోకుండా.. అదేమైనా సంజీవనా? అంటూ వెటకారంగా మాట్లాడారు. విశ్వసనీయత లేనప్పుడు రాజకీయాలు చేయడం ఎందుకు? రాజకీయ నాయకుడంటే.. తాను చనిపోయాక ప్రతీ ఇంట్లో తన ఫొటో, పేదవాడి గుండెల్లో మనం ఉండాలనే తాపత్రయం ఉండాలని సీఎం జగన్ అన్నారు.

**రెండు పేజీల మేనిఫెస్టోను ఆవిష్కరించిన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి**

ఉన్న పథకాలకు కొనసాగిస్తూ ఇచ్చే నిధుల పెంపు. భారీ హామీలు కాకుండా.. చేసేదే చెప్తామనేలా మేనిఫెస్టో. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసేలా రూపకల్పన. అమ్మఒడి, పెన్షన్లు, రైతు భరోసా, చేదోడు నిధుల పెంపు. యువతకి ఉపాధి అవకాశాలపైనా ప్రత్యేక ఫోకస్. రెండు విడతల్లో పెన్షన్ రూ.3,500 దాకా పెంపు. అమ్మ ఒడి, విద్యాకానుక, మహిళలకు వైఎస్సార్ చేయూత తదితర పథకాల కొనసాగింపు. వైఎస్సార్ చేయూత రూ.75 వేల నుంచి రూ. లక్షా 50 వేలకు పెంపు. అమ్మ ఒడి రెండు వేలకు పెంచుతాం. రూ. 17వేలు చేస్తాం. తల్లుల చేతికి రూ.15 వేలు. వైద్యం, ఆరోగ్యశ్రీ విస్తరణ. వైఎస్సార్ కాపు నేస్తం నాలుగు దఫాల్లో 60 వేల నుంచి లక్షా 20వేలకు పెంపు. నాలుగు దఫాల్లో ఈబీసీ నేస్తం 45 వేల నుంచి లక్షా 5 వేల రూపాయలకు పెంపు. వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.3 లక్షల రుణం.

**వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా కొనసాగింపు.**

అర్హులై ఇళ్ల స్థలాలు లేనివాళ్లందరికీ ఇళ్లు.. ఇళ్ల పట్టాల కొనసాగింపు. నాలుగు దఫాల్లో ఈబీసీ నేస్తం 45 వేల నుంచి లక్షా 5 వేల రూపాయలకు పెంపు. వైస్సార్ రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంపు.. కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపు. మత్స్యకార భరోసా కింద ఐదు విడతల్లో రూ.50 వేలు అందజేత. వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.3 లక్షల రుణం. ఆటోలకు ట్యాక్సీలు కొనుగోలు చేసేవారికి వడ్డీ రాయితీ. ఆటోలకు, ట్యాక్సీలకు వచ్చే ఐదేళ్లలో రూ.50 వేలు. వాహన మిత్రను ఐదేళ్లలో రూ.50 వేల నుంచి లక్ష రూపాయలకు పెంచుతాం.

లారీ డ్రైవర్లు, టిప్పర్ డ్రైవర్లకు కూడా వాహన మిత్ర వర్తింపు.. రూ. 10 లక్షల వరకు ప్రమాద బీమా. చేనేతలకు ఏడాదికి రూ.24 చొప్పున, ఐదేళ్లలో రూ.లక్షా 20 వేలు. వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా కొనసాగింపు. లా నేస్తం కొనసాగింపు. అర్హులై ఇళ్ల స్థలాలు లేనివాళ్లందరికీ ఇళ్లు.. ఇళ్ల పట్టాల కొనసాగింపు. నాడు-నేడు..ట్యాబ్‌ల పంపిణీ కొనసాగింపు, 2025 నుంచి ఒకటో తరగతి ఐబీ సిలబస్. ప్రతీ నియోజకవర్గంలో స్కిల్ హబ్.. జిల్లాకో స్కిల్‌డెవలప్‌మెంట్ కాలేజీ.. తిరుపతిలో స్కిల్ యూనివర్సిటీ. స్విగ్గీ, జొమాటో లాంటి డెలివరీ కంపెనీల్లో పని చేస్తున్న గిగా సెక్టార్ ఉద్యోగులు ప్రమాదవశాత్తూ మరణిస్తే వైఎస్సార్ బీమా వర్తింపు. ఉద్యోగులకు వైసిపి మ్యానిఫెస్టోలో కీలక హామీని ప్రకటించిన సిఎం జగన్. ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు విదేశీ విద్యా స్కీం కింద తీసుకున్న రుణంపై వడ్డీ ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రభుత్వంలో పని చేస్తున్న 25 వేల లోపు జీతం తీసుకుంటున్న అప్కాస్, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు అయిన 350000 అన్ని పథకాలు వర్తింపు.

## అందాల పోటీల్లో 60 ఏళ్ల 'భామ'కు కిరీటం




అందాల పోటీ అంటే మనకు టీనేజ్ అమ్మాయిలే గుర్తొస్తారు. ఆ ఆలోచనలను పటాపంచలు చేస్తూ అర్జెంటీనా కు చెందిన అలెజాండ్రా మరీసా రొడ్రిగోజ్ సరికొత్త చరిత్ర సృష్టించారు. ఆరు పదుల వయసులో అందంతో కుర్రకారు మతిపోగొడుతోన్న ఈ 'భామ'.. తాజాగా మిస్ యూనివర్స్ ప్రాతినిధ్యం కోసం జరుగుతున్న పోటీల్లో కిరీటం దక్కించుకున్నారు.

అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్‌లో ఇటీవల అందాల పోటీలు జరిగాయి. ఇందులో లా ప్లాటా నగరానికి చెందిన 60 ఏళ్ల అలెజాండ్రా 'మిస్ యూనివర్స్ బ్యూనస్ ఎయిర్స్' టైటిల్ గెలుచుకున్నారు. అందాల పోటీల్లో ఈ వయసులో కిరీటం పొందిన తొలి మహిళగా రికార్డు సృష్టించారు. వృత్తిరీత్యా న్యాయవాది, జర్నలిస్టు అయిన అలెజాండ్రా.. సంకల్పానికి వయసు అడ్డు కాదని నిరూపించారు. అందానికి సరికొత్త నిర్వచనమిచ్చారు.

ఈ ఏడాది మే నెలలో జరగబోయే 'మిస్ యూనివర్స్ అర్జెంటీనా' పోటీల్లో ఈమె బ్యూనస్ ఎయిర్స్ తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. అక్కడ గెలిస్తే సెప్టెంబరులో మెక్సికో వేదికగా జరిగే 'విశ్వసుందరి 2024' పోటీల్లో తన దేశం తరపున పాల్గొంటారు. ఈ అందాల రాణి ఫొటోలు, వీడియోలు ఇప్పుడు నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి.

అభ్యర్థులకు వయోపరిమితిని తొలగిస్తూ 'మిస్ యూనివర్స్' ఆర్గనైజేషన్ గతేడాది నిర్ణయం తీసుకుంది. గతంలో ఈ అందాల పోటీలో 18-28 ఏళ్ల వయసున్న మహిళలే పాల్గొనే వీలుండేది. ఈ ఏడాది నుంచి 18 ఏళ్లు పైబడిన యువతులందరికీ అవకాశం కల్పిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల డొమినికన్ రిపబ్లికన్‌కు చెందిన 47 ఏళ్ల హైదీ క్రూజ్ ఆ దేశ అందాల కిరీటం గెల్చుకున్నారు. ఈ ఏడాది విశ్వసుందరి పోటీల్లో ఆమె తన దేశం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.

### ఎన్నికల అధికారిని బెదిరించిన మంత్రి అప్పలరాజు

పలాస: మంత్రి అప్పలరాజు పలాస నియోజకవర్గంలో ఎన్నికల అధికారులతో వాగ్వాదానికి దిగారు. నిబంధనలకు విరుద్ధంగా ఉందని శుక్రవారం వైకాపా ప్రచార రథాన్ని ఎన్నికల అధికారి ఆశాలత ఆపారు. దీంతో మంత్రి ఆగ్రహానికి గురయ్యారు. ప్రచార రథం, రూ.లక్ష ఆమెకు ఇచ్చేయండంటూ తన అనుచరులను ఆదేశించారు. మీ ఇష్టమొచ్చినట్లు తయారు చేసి వాహనాన్ని ఇవ్వాలని అధికారితో మాటల యుద్ధానికి దిగారు. నిబంధనలు చెబుతుంటే గొడవ పెట్టుకుంటారేంటని అధికారి మంత్రిని ప్రశ్నించారు. దీంతో మంత్రి ఆవేశంతో ఇంకోసారి వైకాపా ప్రచార రథం ఆపితే బాగోదని హెచ్చరించారు. ఎవరికి ఫిర్యాదు చేసుకుంటారో చేసుకోండని.. మీరొక్కరే విధులు నిర్వర్తిస్తున్నారా అని అధికారిని బెదిరించారు.

## భీమిలి నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికలు సమీపిస్తున్న తరుణం లో భీమిలి నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్డాల వెంకటవర్మ రాజు( హాసిని వర్మ) శనివారం భీమిలి, పద్మనాభం మండలాల్లో మజ్జిపేట,బి ఆర్ తాళ్ళవలస, లింగన్న పేట, కోరాడ,రేవిడి, పాండ్రంగి, బోని, అనంతవరం, పాత కొవ్వాడ లతో పాటు పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భం గా పార్టీ యువ కార్యకర్త లతో కలిసి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ విధానాలను, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హెూద రావడంతోపాటు , రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఆయన ప్రజలకు వివరించారు. కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదం మహేష్, పార్టీ కి చెందిన మత్స్యకార ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కదిరి జగన్నాధం, పల్లా వెంకట రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**భీమిలి జోన్ లో :** భీమిలి జోన్ 3 వ డివిజన్ పరిధి ఎగువపేట, నేరెళ్లవలస తదితర ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్డాల వెంకటవర్మరాజు భార్య, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అడ్డాల స్వప్న మహిళా కార్యకర్తలతో ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ మేనిఫెస్టో ను వివరిస్తూ భీమిలి నియోజక వర్గం లో హస్తం గుర్తు కు ఓటు వేసి అడ్డాల వెంకట వర్మ రాజును గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

| పంచాంగం | ఆదివారం 28-04-2024<br>క్రోధి నామ సంవత్సరము<br>ఉత్తరాయణం, వసంత ఋతువు<br>చైత్రమాసం |
| --- | --- |
| తిథి | : బ. చవితి ఉ. 06.17 ల పంచమి |
| నక్షత్రం | : మూల రా. 02.55 |
| వర్జ్యం | : రా. 01.19 ల 02.55 |

## ఉషోదయలో వేసవి యోగ శిక్షణ తరగతులు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మే ఒకటో తారీకు నుండి 31 వరకు నెలరోజుల పాటు యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ శుక్రవారం తెలిపారు ఆసక్తి కలిగిన విద్యార్థులు 9291 276 900 మొబైల్ నెంబరు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలన్నారు. యోగ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేస్తామన్నారు.

## ప్రశాంతంగా పాలిసెట్



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి లో పలు కేంద్రాలలో శనివారం పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ప్రశాంతం గా జరిగింది. భీమిలి లో మొత్తం 6 కేంద్రాలు అయిన ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, ఎస్ వి ఎల్ ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపీ గురుకుల పాఠశాల, సెడార్ ప్రాథమిక పాఠశాల, సెడార్ ఉన్నత పాఠశాల కేంద్రాలనుండి బాలురు 601 మంది, బాలికలు 442మంది మొత్తం 1043 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా వారిలో బాలురు 553, బాలికలు 398 మంది మొత్తం 951 మందిపరీక్షకు హాజరు అయ్యారని హాజరు 91 శాతం అని స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీ కృష్ణ తెలిపారు.


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.

మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

Compli

# విశాఖ సమాచారమ్

ఆదివారం 28-04-2024


## హరి 'ఓం'

'ఓం"... తో అలసట మాయం...
శాస్త్రీయంగా నిరూపించిన బాలిక.......

ఓం... శబ్దంతో.... శరీరంలో అలసట దూరమవుతుందని పద్నాలుగేళ్ల బాలిక ప్రయోగాత్మకంగా నిరూపించింది.

పశ్చిమ్ బెంగాల్ ప్రభుత్వం నిర్వహించిన సైన్ కాంగ్రెస్‌లో తన ప్రదర్శనతో ఆ బాలిక శాస్త్రవేత్త లను అకట్టుకుంది.

కోల్‌కతాలోని అడమ్స్ వరల్డ్ స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న అన్వేష రాయ్ ఓంకారంపై పరిశోధన చేసింది.

ఓం శబ్దాన్ని వినడం వల్ల రక్తంలో ఆక్సిజన్ శాతం పెరిగి, కార్బన్‌డైయాక్సైడ్, లాక్టిక్ యాసిడ్ నిల్వలు తగ్గతాయని, తద్వారా అలసట ఉండదని అన్వేష తన ప్రయోగం ద్వారా కలకత్తా, జాదవ్‌పూర్ యూనివర్సిటీలకు చెందిన ఫిజిక్స్, ఫిజియాలజీ ప్రొఫెసర్ల సమక్షంలో నిరూపించింది. అన్వేష ప్రాజెక్ట్ విన్నూత్నంగా ఉందని, అంతే కాకుండా ఆమోదయోగ్యం కూడా ఉందని కలకత్తా యూనివర్సిటీకి చెందిన ఫిజియాలజీ విభాగం హెడ్ ప్రొఫెసర్ దేవశీష్ బందోపాధ్యాయ అన్నారు.

అన్వేష అనే పేరులోనే అన్వేషణ ఉందని, బెంగాలీలో అన్వేషణ్ అంటె వెదకడమని ఆ బాలిక తెలిపింది. ఓంకారం నుంచి వెలువడే ప్రత్యేక పౌనఃపున్యం కలిగి శబ్దాలు శరీరంలోని న్యూరోట్రాన్స్‌మిటర్స్‌తోపాటు హార్మోన్ల (సెరోటినిన్,డోపమైన్) స్థాయిని పెంచుతాయి...

ఈ ప్రక్రియకు రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు పెరగడమే కారణమని అన్వేష రాయ్ తెలియజేసింది.

అలాగే తక్కువ పరిమాణంలో లాక్టిక్ యాసిడ్ విడుదల అవుతుందని దీంతో అలసట అనేది ఉండదని అన్వేష తెలిపింది.

గత దశాబ్దంలో సంగీతం సాధన ద్వారా శరీరానికి వ్యాయామం చేకూరి, మానసిక ప్రశాతంత కలుగుతుందని పరిశోధకులు నిరూపించినట్లు పశ్చిమ్ బెంగాల్ స్టేట్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం సెక్రెటరీ రిన వెంకట్రామన్ అన్నారు. కానీ ఓంకారం శరీరంపై నిర్దిష్ట ప్రభావం చూపుతుందని అన్వేష నిరూపించిందని ఆయన తెలిపారు.

ఇప్పటివరకు ఎవరూ ఓం శబ్దంపై ప్రత్యేక పరిశోధనలు చేపట్టలేదని స్టేట్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన సీనియర్ శాస్త్రవేత్త దీపాంకర్ దాస్ తెలిపారు.

ఇటీవల రాష్ట్రస్థాయి సైన్స్ కాంగ్రెస్ నిర్వహించిన వర్క్‌షాప్‌నకు 165 విద్యార్థులను ఎంపిక చేశామని ఆయన అన్నారు. వర్క్‌షాప్‌లో భాగంగా అన్వేష ఉత్తరాఖండ్‌లో పర్యటించి నపుడు బగేశ్వర్ నుంచి 68 కిలోమీటర్ల దూరాన ఉన్న కేదారీనాథ్‌కు కాలినడకన రోజూ నీటిని తీసుకెళ్తున్న కొంతమంది పూజారుల్లో ఎలాంటి అలసట కనపడకపోవడంతో ఆశ్చర్యపడింది.

అలాగే వాళ్లు దోవపొడువునా ఓంకారాన్ని జపిస్తూ ముందుకు సాగడం గుర్తించింది.

దీంతో ఓంకారంపై తన ప్రయోగాన్ని నిర్వహించాలని భావించింది.

దీనిపై పరిశోధనకు అక్కడే శ్రీకారం చుట్టింది.

ఓం శబ్దం ద్వారా శరీరంలో 430 హెర్జ్‌ల పౌనఃపున్యాలను వెలువడుతున్నట్లు గుర్తించి వివిధ ల్యాబొరేటరీల్లో ఐదు ప్రయోగాలను నిర్వహించింది.

17 మంది యువతీ, యువకులకు ఓంకారాన్ని 30 నిమిషాల పాటు వినిపించి వారి శరీరంలోని ఆక్సిజన్, కార్బన్ డయాక్సైడ్ శాతాలను లెక్కించింది.

ఓం శబ్దంతో వారి శరీరంలో ఆక్సిజన్ పరిమాణం పెరిగి, కార్బన్ డయాక్సడ్ శాతం తగ్గినట్లు అన్వేష తెలిపింది....

ప్రతి రోజు ఉదయం , సాయంత్రం కనీసం 11 సార్లు దీర్ఘ ఓంకారం చేయండి......... మీ బంధు మిత్రులతో చేయించండి ........ ఓం , ఓం , ఓం.....


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు నెం. SANDT_WAT-DRM_LAN

పని పేరు: వాల్తేరు డివిజన్ యొక్క విశాఖపట్నం వద్ద డివిజనల్ రైల్వే మేనేజర్ ఆఫీసు యొక్క ప్రస్తుతమున్న ల్యాన్ (LAN) వైరింగ్, డివిజనల్ రైల్వే మేనేజర్ ఆఫీసు, డివిజనల్ రైల్వే మేనేజర్ క్యాంప్ ఆఫీసు, డివిజనల్ హాస్పిటల్, కనస్ట్రక్షన్ ఆఫీసు యొక్క ప్రస్తుతమున్న వై-ఫై (Wi-Fi) సిస్టమ్ మరియు సబార్డినేట్ ఆఫీసులు వద్ద ప్రస్తుతమున్న DSLAM రీప్లేస్‌మెంట్ చేయుట మరియు EPRH, విశాఖపట్నం వద్ద OFC ఏర్పాటు చేయుట.

ప్రకటిత విలువ: ₹ 24,67,265/-, బయానా: ₹ 49,400/-, పూర్తి చేయు కాలం: 12 నెలలు.

బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 29.04.2024.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 13.05.2024న 1730 గంటలు.

ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించరు మరియు ఏదైన అట్టి మాన్యువల్ ఆఫర్ అందినచో తిరస్కరిస్తారు.

టెండరు డాక్యుమెంట్లుతోపాటు పూర్తి వివరములు మరియు సవరణ లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు, వాల్తేరు

PR-64/P/24-25


# గౌరీపురం గ్రామంలో పలువురు టిడిపిని వీడి వైసీపీలోకి చేరిక



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): బలిజిపేట మండలం, పెద్దింపేట పంచాయతీ గౌరీపురం గ్రామం నుంచి నేడు పలువురు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు ని కలుసుకుని ఆయన సమక్షంలో పార్టీ కండువాలు వేసుకుని వైసీపీలో చేరడం జరిగినది. పార్టీలో చేరిన వారిలో ప్రధానంగా జోగి అప్పల నాయుడు, జోగి కృష్ణ, జోగి చిన్నం నాయుడు, జోగి సత్యం నాయుడు, పెద్దిపురపు రాజు, జడ్డు కుర్మి నాయుడు, పాడి సూరందొర లతో పాటు వారికి చెందిన 30 కుటుంబాలు వైసీపీలో చేరడం జరిగినది. అందరూ కూడా పార్టీకోసం పని చేసి మన అందరి నాయకులు వైయస్ జగన్మోహన్రెడ్డి ని మళ్లీ ముఖ్య మంత్రి గా గెలిపించు కునేందుకు కృషి చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ అలజంగి జయ ప్రకాష్, ఎంపీటీసీ మొదిల సాంబ మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు పాల వలస మురళీకృష్ణ, జెడ్పీటీసీ అలజంగి రవి కుమార్, సర్పంచ్ కురిటి మోహనరావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తం గా ఉండాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): కాలానుగుణంగా (సీజనల్) ప్రబలే ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి(డీఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు.ఈ మేరకు ఎస్ఆర్ పేట గ్రామంలో శనివారం ఆకస్మికంగా పర్యటించారు. జ్వర లక్షణాలతో గ్రామంలో ఎవరైనా ఉన్నారా,ఫీవర్ సర్వలెన్స్ చేపడుతున్నారా అని సిబ్బందిని ఆరా తీశారు.వేసవిలో తలెత్తే ఆరోగ్య సమస్యపై అక్కడ ప్రజలకు ఆయన అవగాహన కల్పిస్తూ బయట ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున శరీరంలో నీటి శాతం తగ్గి డీహైడ్రేషన్, వడ దెబ్బ,జ్వరాలు తదితర సమస్యలకు గురవుతామని నీరు, మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ మొదలగు ద్రావణాలు తరచుగా తీసుకోవాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆరోగ్య పరిశీలన చేసి రికార్డులు తనిఖీ చేసి పిల్లల బరువు,ఎత్తు వివరాలు స్పష్టంగా ఉండాలన్నారు. పిల్లలకు నీరు,గ్లూకోజ్ ద్రావణం త్రాగిస్తూ ఉండాలన్నారు. ఐరన్ సిరప్ క్రమం తప్పకుండా వారానికి రెండు సార్లు వేయించాలన్నారు. అనంతరం హెల్త్ వెల్నెస్ కేంద్రంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం తనిఖీ చేశారు.ఓపి వివరాలు,ఆరోగ్య సమస్యలు, అందజేసిన చికిత్స రికార్డులో పరిశీలించారు. 104 వాహనంలో మందులు,ఈసీజీ పరికరాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎస్. సంతోష్, ఈఓ సత్తిబాబు,పిహెచ్ఎన్ రవనమ్మ,వైద్య సిబ్బంది ఇంద్రాణి, రవనమ్మ, రమేష్,104 సిబ్బంది దుర్గాప్రసాద్, శివ,ఆశ కార్యకర్త తదితరులు ఉన్నారు.

## ఎన్నికల సిబ్బంది నియోజకవర్గాలకు కేటాయింపు ప్రక్రియ పూర్తి



**విజయనగరం:** జిల్లాలో వచ్చే నెలలో జరగనున్న సాధారణ, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు అవసరమైన పి.ఓ., ఎ.పి.ఓ.,ఓ.పి.ఓ.ల కేటాయింపు ప్రక్రియ శనివారం పూర్తయ్యింది. కలెక్టర్ కార్యాలయంలోని నేషనల్ ఇన్ఫార్మాటిక్ సెంటర్ లో రెండమైజేషన్ ప్రక్రియ ద్వారా జిల్లాలోని 12,522 మంది ఎన్నికల సిబ్బందిని నియోజకవర్గాలకు కేటాయించే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎన్నికల సాధారణ పరిశీలకులు హనిష్ చాబ్రా, సీతారాం జాట్ తదితరుల సమక్షంలో ఎన్.ఐ.సి.అధికారులు నిర్వహించారు. మహిళా ఉద్యోగులకు వారు పనిచేస్తున్న అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోనే వేరొక మండలంలో ఎన్నికల విధుల్లో నియమిస్తున్నామని, పురుష సిబ్బందికి ఇతర నియోజవర్గాల్లో ఎన్నికల విధుల్లో నియమిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ సాధారణ పరిశీలకులకు తెలిపారు. పి.ఓ., ఎ.పి.ఓ.లు 2087 చొప్పున, ఇతర పోలింగ్ సిబ్బంది 8,348 మందిని కేటాయించినట్టు పేర్కొన్నారు. మూడో విడత రెండమైజేషన్ ప్రక్రియ మే 11వ తేదీన జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ బి.సహదిత్ వెంకట్ త్రివినాగ్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, ఎన్.ఐ.సి.అధికారులు నరేంద్ర, బాల సుబ్రహ్మణ్యం, ఎన్నికల విభాగం సూపరింటెన్డేంట్ ప్రభాకర రావు తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం పురపాలక సంఘం 17వ వార్డులో ఫ్యాన్ దే పై చేయి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): 17వ వార్డులో గడప గడపకు సాగిన వైసీపీ ఎన్నికల ప్రచారంలో ప్రతీ గడపనా జగనన్నకు నీరాజనాలు పడుతూ, తిలకాలు దిద్దుకుంటూ ముందుకు సాగిన ప్రజానీకం.జగనన్నకు మద్దతుగా నిలుస్తూ పలువురు 17వ వార్డు నుంచి ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ కండువాలు వేసుకుని వైసీపీలో చేరడం జరిగింది.పార్వతీపురం పురపాలక సంఘం, బెలగాం ప్రాంతం పరిధిలో గల 17వ వార్డులో నేడు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు సారథ్యంలో చేపట్టిన గడప గడపకు ఎన్నికల ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు వెళ్లిన జోగన్నను ఆశీర్వదిస్తూ మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు తామంతా సిద్ధం అని వార్డు ప్రజలు అంతా ఎమ్మెల్యే తో తిరిగి వారి సంపూర్ణ మద్దతు తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వైస్ చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు, జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, స్థానిక వార్డు ఇంచార్జీ గోళ్ళు పద్మజ, వెంకటరమణ, సచివాలయం కన్వీనర్లు మరడాన తవిటి నాయుడు, రాజు, సోబన్ బాబు లతో పాటు వివిధ వార్డులకు చెందిన వైసిపి కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు, స్టేట్ డైరెక్టర్లు, గృహ సారథులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశంలో పారదర్శకత మరియు నిజాయితీని సంస్థాగతీకరించడంలో కంపెనీ సెక్రటరీలు కీలక పాత్ర పోషిస్తారు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం చాప్టర్, సౌత్ ఇండియా రీజినల్ చాప్టర్ విశాఖపట్నంలో ఒక రోజు సదస్సును నిర్వహించింది.

సెమినార్‌లో ముఖ్య అతిథిగా ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్ (పర్సనల్) శ్రీ డాక్టర్ సురేష్ చంద్ర పాండే మాట్లాడుతూ, "దేశంలో పారదర్శకత మరియు నిజాయితీని సంస్థాగతీకరించడంలో కంపెనీ సెక్రటరీలు కీలక పాత్ర పోషిస్తారు" అని అన్నారు. కంపెనీ సెక్రటరీ పాత్రలు మరియు ప్రాముఖ్యత యొక్క ప్రత్యక్ష మరియు స్పష్టమైన ఉదాహరణలతో అతను ఔత్సాహికులకు జ్ఞానోదయం మరియు చైతన్యం కలిగించారు.

ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర ముంబై డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ గౌరవ అతిథి శ్రీ ఎల్ శివశంకర్ కూడా హాజరయ్యారు. ఐసిఎస్ఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు సిఎస్ ఆర్ వెంకట రమణ విలీనాలు మరియు సమ్మేళనాలపై పాల్గొనేవారిని ఉద్దేశించి ప్రసంగించారు. మరో వక్త ఇంతియాజ్ అర్షద్, సీఈఓ, & సెక్రటరీ, స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, విశాఖపట్నం, లీడర్‌షిప్ మరియు టీమ్ బిల్డింగ్‌పై సెషన్‌ను తీసుకున్నారు.

దాదాపు 35o కంపెనీ కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు మరియు చాప్టర్ యొక్క సిఎస్ మనోజ్ పరాఖ్ కూడా పాల్గొనే వారితో సంభాషించారు.

కార్యదర్శి సిఎస్ చలపతిరావు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ ఏడాదిలో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో ఉన్నాయని తెలియజేసారు. ఇతర మేనేజింగ్ కమిటీ సభ్యులు కూడా పాల్గొని కంపెనీ సెక్రటరీని ఇష్టపడే ప్రొఫెషనల్‌గా అభివర్ణించారు.

# ప్రభుత్వం మారాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** బీజేపీ, టిడిపి, జనసేన పార్టీల నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ ,ఎంపీ అభ్యర్థి సోదరులు సీఎం రాజేష్,టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావులతో కలిసి శనివారం నాడు యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో గల కట్టుపాలెం,తెరువుపల్లి గ్రామాల్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ 5 సంవత్సరాల వైసీపీ పాలనలో ప్రజలు నిత్యావసర వస్తువుల సరుకులు కొనడానికి ఇబ్బందులు పడ్డారన్నారు.రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచినట్టు రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటిని కూడా అప్పుల్లో ముంచాలని చూసే వ్యక్తి సీఎం జగన్ అన్నారు.ఇలాంటి ఇబ్బందికర పరిస్థితులు మారాలి అంటే ప్రభుత్వం మారాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది కనుక ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి జనసేన నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడ్డ సుందరపు విజయ్ కుమార్ కు గాజు గ్లాసు కు,అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా బిజెపి నుంచి పోటీ చేస్తున్న సీఎం రమేష్ కు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ పండూరి శ్రీను, గంగాధర్, టీడీపీ నాయకులు గొర్లె నానాజీ,కొళారు సాంబ, కరణం రవి, గల్లా నూకినాయుడు,జయరాం, సత్యనారాయణ, సత్యవతి, బీజేపీ నాయకులు రాజాన సత్యనారాయణ, పప్పు ఈశ్వరరావు, నక్క శివ శంకర్, పిట్టా దాసు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు బొద్దపు శ్రీను,మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, నియోజకవర్గ కోర్ కమిటీ కో-ఆర్డినేటర్ పల్లా సత్యనారాయణ,పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు,జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పాలన కోసం వైసీపీకి ఓటు వేయండి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైసీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ అనకాపల్లి అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ఇండోర్ స్టేడియం రోడ్ జగన్నాథ్ థియేటర్ వైసీపీ అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్ కుమార్ పార్లమెంట్ అభ్యర్థి బూ డి ముత్యాల నాయుడు లకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ప్రచార కార్యక్రమాన్ని వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ కుమార్ సోదరి మాధురి, వార్డు ఇంచార్జ్ పీ లా రాంబాబు గడపగడపకు వెళ్లి రాష్ట్ర అభివృద్ధి కోసం వైసిపి కి తిరిగి అధికారం రావాలని ప్రజా సంక్షేమ పాలన వైసీపీకే సాధ్యమని అన్నారు. సంక్షేమ ప్రదాత జగన్మోహన్ రెడ్డినీ తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ వైసీపీ అభ్యర్థులను గెలిపించి తమ మద్దతు తెలపాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండెపోటుకు ముందు శరీరంలో ఈ 5 రకాల నొప్పులు, లక్షణాలు తెలుసుకుని జాగ్రత్తపడండి



గుండెపోటుకు సంబంధించిన కొన్ని లక్షణాలు చాలా నెలల ముందే శరీరంలో కనిపించడం ప్రారంభిస్తాయి. ఈ లక్షణాలు విస్మరించినట్లయితే, ఈ లోపం తీవ్రమైనది కావచ్చు. అలాంటి ఒక లక్షణం గుండెపోటుకు ముందు శరీరంలోని పైభాగంలో నొప్పి.

ఈ మధ్య కాలంలో ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణం గుండెపోటు. గత కొంత కాలంగా యువకుల్లో గుండెపోటు, ఆకస్మిక మరణాలు పెరుగుతున్నాయి. చాలా మంది గుండెపోటును ఆకస్మిక సంఘటనగా భావిస్తారు, వాస్తవానికి గుండెపోటు ప్రక్రియ నెలల తరబడి శరీరం లోపల కొనసాగుతుంది.

అంటే, శరీరంలో మార్పులు చాలా ముందుగానే జరగడం ప్రారంభిస్తాయి, ఇది భవిష్యత్తులో గుండెపోటు ప్రమాదాన్ని సూచిస్తుంది. శరీరంలో ఇటువంటి మార్పులను సకాలంలో గుర్తించి అవసరమైన చికిత్స తీసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని లక్షణాలు సకాలంలో గుర్తించినట్లయితే ఒక వ్యక్తి యొక్క జీవితాన్ని కాపాడతాయి.

గుండెపోటుకు ముందు, నడుము పైన కొన్ని భాగాలలో నొప్పి ఉంటుంది.

**దవడ నొప్పి:** గుండెపోటుకు కొన్ని రోజుల ముందు దవడ నొప్పి మొదలవుతుంది. గుండెపోటు వచ్చినప్పుడు, నొప్పి భరించలేనిదిగా మారుతుంది.

**మెడ నొప్పి:** మెడ నొప్పి కూడా గుండెపోటు యొక్క ప్రారంభ లక్షణం. కొన్ని రోజులుగా మెడనొప్పి ఉంటే సమయం వృధా చేసుకోకుండా డాక్టర్ దగ్గరకు వెళ్లండి. మెడ నొప్పి తరచుగా సాధారణ లక్షణంగా పొరబడకండి.

**భుజం నొప్పి:** గుండెకు సమీపంలో ఉండటం వల్ల గుండెపోటుకు ముందు భుజం నొప్పి అనుభూతి చెందుతారు. భుజం నొప్పి కారణం లేకుండా అకస్మాత్తుగా వచ్చి తగ్గిపోతే, మీ గుండెను వైద్యునితో పరీక్షించుకోండి.

**వెన్నునొప్పి:** గుండెపోటు రావడానికి చాలా రోజుల ముందు వెన్నునొప్పి ఉంటుంది. కానీ చాలా మంది ఈ నొప్పిని తీవ్రంగా పరిగణించరు మరియు దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.

**ఛాతీ నొప్పి:** గుండెపోటు తర్వాత ఛాతీ నొప్పి మాత్రమే సమస్య కాదు. గుండెపోటుకు కొన్ని రోజుల ముందు తేలికపాటి ఛాతీ నొప్పి తరచుగా వస్తుంది.

# పుచ్చకాయతో ఆస్తమాకు చెక్..!



మండిపోయే ఎండలే పుచ్చకాయను తింటే అప్పుడు కలిగే అనుభూతి ఎన్ని కూల్‌డ్రింకులు తాగినా రాదు. శివరాత్రి పండగ రోజు ఈ పండు ప్రాముఖ్యత గురించి చెప్పనవసరం లేదు. ఎన్నో పోషకాలు ఇందులో ఉన్నాయ్. రోజూ కొన్ని పుచ్చకాయ ముక్కలు తింటే శరీరం డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. వేల యేళ్ల నుంచి పుచ్చకాయను ప్రాముఖ్యం ఉంది. ఆగస్టు 3ని పుచ్చకాయ రోజుగా జరుపుకుంటున్నాం.

**శరీరం హైడ్రేట్ అవుతుంది..** పుచ్చకాయలో 92 శాతం నీరే ఉంటుంది. ఎండాకాలంలో దీనిని తినడం వల్ల శరీరానికి అవసరమైనంత నీరు లభిస్తుంది. రోజూ తింటే డీహైడ్రేట్‌కు గురికాకుండా ఉంటాం. కొంతమందికి గొంతు త్వరగా ఎండిపోతుంది. పుచ్చకాయ తినడం వల్ల అలాంటి సమస్యలు ఎదురుకావు.

**బరువు నియంత్రణ:** పుచ్చకాయలో నీరు ఎక్కువగా ఉండడం వల్ల ఎంత తిన్నప్పటికీ బరువు పెరగకుండా ఉంటారు. పుచ్చకాయ ఎక్కువగా తినడం వల్ల అటు పోషకాలు మెండుగా అవడంతో పాటు ఇటు నీరు ఎక్కువగా ఉండడం వల్ల బరువుపెరిగే అవకాశం ఉండదు. పైగా శరీరం హైడ్రేట్ అవుతుంది.

**హృదయ సంబంధిత వ్యాధులను తగ్గిస్తుంది:** పుచ్చకాయలో ఉండే లైకోపీన్ పుచ్చకాయను ఎర్రగా మారుస్తుంది. టమాట ఎర్రగా ఉండడానికి కూడా ఈ లైపోనీనే కారణం. ఈ లైపోనిన్‌కు కొలెస్ట్రాల్‌ను తగ్గించే సామర్థ్యం ఉంటుంది. కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను పుచ్చకాయ అదుపులో వుంచడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయ్.

**ఉబ్బసం, ఆస్తమా:** పుచ్చకాయలో 40 శాతం వరకు వైటమిన్ సి ఉంటుంది. ఉబ్బసాన్ని, ఆస్థమాను తగ్గించే శక్తి ఈ వైటమిన్ సిలో ఉంటుంది. ప్రతీరోజు పుచ్చకాయ తింటే ఆస్తమా, ఉబ్బసం తీవ్రత తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

**నరాల బలహీనతు పొటాషియం:** శరీరంలో పొటాషియం తక్కువగా ఉంటే తిమ్మర్లు ఎక్కువగా వస్తాయ్. నరాలు కూడా బలహీనంగా మారిపోతాయ్. పుచ్చకాయలో ఈ పొటాషియం పోషకాలు మెండుగా ఉంటాయ్. రోజూ ఒక గ్లాసు పుచ్చకాయ జ్యూస్ తాగితే మీ శరీరంలో తిమ్మిర్లు రాకుండా చేస్తుంది.


**వడదెబ్బ నుంచి రక్షణ:** పుచ్చకాయలో ఉండే ఎలక్ట్రోలైట్స్ శరీరంలో ఉన్న వేడిని తగ్గిస్తుంది. కొన్ని సందర్భాల్లో మనకు తెలియకుండానే హీట్‌స్ట్రోక్‌కు గురౌతాము. కాబట్టి ప్రతీ రోజు కొంత పుచ్చకాయను ఖచ్చితంగా తినాలి మిమ్మల్ని మీరు వడ దెబ్బ నుంచి కాపాడుతోంది.

**టాక్సిన్సతో పోరాటం:** పుచ్చకాయలో క్యాల్షియం, పొటాషియం అధికంగా ఉంటాయ్. ఇవి శరీరంలోని టాక్సిన్స్ తో పోరాడి శరీరం బయటకు పంపించివేయబడుతంది. ఒక వేల టాక్సిన్స్ పెరిగితే కిడ్నీలు దెబ్బతినే అవకాశం ఉంది. దీంతో కిడ్నీలు కూడా దెబ్బతింటాయ్. కాబట్టి ప్రతీ రోజూ పుచ్చకాయ జ్యూస్ ఎలాగైనా తాగండి.

**జీర్ణక్రియకు సహాయం:** పుచ్చకాయలో అటు నీరు ఇటు ఫైబర్ రెండూ ఉంటాయ్. కడుపులో జీర్ణియ సరిగ్గా జరగాలంటే నీరు, ఫైబర్ చాలా అవసరం. రోజూ పుచ్చకాయను తింటే మలబద్ధకం సమస్య ఉండదని వైద్యులే చెబుతున్నారు.

# ఫెయిర్‌నెస్ క్రీమ్ లు కిడ్నీ సమస్యలను పెంచుతున్నాయి జాగ్రత్త..!




Kidney Anatomy

చర్మం కాంతివంతంగా, యవ్వనంగా కనిపించేందుకు రకరకాల ఫెయిర్‌నెస్ క్రీమ్‌లు వేసుకునే వారు ఉన్నారు. అన్ని రకాల చర్మానికి సంబంధించిన అనేక రకాల ఫెయిర్‌నెస్ క్రీమ్‌లు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. కానీ, ఈ ఫెయిర్‌నెస్ క్రీములు కిడ్నీ సమస్యలను పెంచుతాయని మీకు తెలుసా?

స్కిన్ ఫెయిర్‌నెస్ క్రీమ్‌ల వాడకం వల్ల భారతదేశంలో కిడ్నీ సమస్యల సంభవం పెరుగుతోందని తాజా అధ్యయనం తెలిపింది. స్కిన్ ఫెయిర్‌నెస్ క్రీమ్‌లకు భారతదేశంలో లాభదాయకమైన మార్కెట్ ఉంది. అయినప్పటికీ, ఈ క్రీములు మెంబ్రేనస్ నెఫ్రోపతీ వంటి తీవ్రమైన స్వయం ప్రతిరక్షక వ్యాధులకు కారణమవుతాయి. ఇది మూత్రపిండాల ఫిల్టర్లను దెబ్బతీస్తుంది మరియు ప్రొటీన్ లీకేజీకి కారణమవుతుంది.

ఫెయిర్‌నెస్ క్రీమ్‌లను అధికంగా వాడటం వల్ల భారతదేశంలో కిడ్నీ సమస్యలు గణనీయంగా పెరుగుతున్నాయని తాజా అధ్యయనం తెలిపింది. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం, ఈ క్రీములలో అధిక మొత్తంలో పాదరసం మూత్రపిండాల సమస్యలను పెంచడానికి కారణమవుతుంది.

"పాదరసం చర్మం ద్వారా గ్రహించబడుతుంది మరియు కిడ్నీ ఫిల్టర్‌లపై వినాశనం కలిగిస్తుంది. ఇది నెఫ్రోటిక్ సిండ్రోమ్ కేసుల పెరుగుదలకు దారితీస్తుంది, "అని పరిశోధకులలో ఒకరైన డాక్టర్ నెఫ్రాలజీ విభాగం, ఆస్టర్ మిమ్స్ హాస్పిటల్, కొట్టక్కల్, కేరళ చెప్పారు.

"భారతదేశంలో క్రమబద్ధీకరించబడని మార్కెట్లలో విస్తృతంగా అందుబాటులో ఉన్న ఈ క్రీమ్‌లు త్వరిత ఫలితాలను ఇస్తాయి. కొందరిలో ఈ క్రీముల వాడకాన్ని ఆపిన తర్వాత చర్మం మరింత నల్లగా మారవచ్చు. పరిశోధకుల ప్రకారం, జూలై 2021 మరియు సెప్టెంబర్ 2023 మధ్య నివేదించబడిన MN యొక్క 22 కేసులను అధ్యయనం పరిశీలించింది. రోగులు అలసట, తేలికపాటి ఎడెమా, మూత్రంలో నురుగు పెరగడం వంటి సమస్యలను ఎదుర్కొంటారు. కొందరు మెదడులో రక్తం గడ్డకట్టే సమస్యను కూడా ఎదుర్కొన్నారు.

పాదరసం ఎక్కువగా ఉండే చర్మ క్రీములు, క్రిమినాశక సబ్బులు మరియు లోషన్ల వాడకంపై US ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ పదేపదే హెచ్చరించిందని వైద్యులు చెప్పారు. మెర్క్యురస్ క్లోరైడ్, కలోమెల్, మెర్క్యురిక్ లేదా మెర్క్యురియోగా లేబుల్ చేయబడిన ఈ రసాయనాలు చర్మాన్ని కాంతివంతం చేయడం మరియు వృద్ధాప్యం నిరోధక చికిత్సలుగా పనిచేస్తాయి. ఇది వయస్సు మచ్చలు, మరియు ముడతలను తొలగిస్తుంది.

అధ్యయనాల ప్రకారం, యుక్తవయస్కులు మరియు యువకులు తరచుగా ఈ ఉత్పత్తులను మొటిమల చికిత్సలుగా ఉపయోగిస్తారు మరియు పాదరసం ఆవిరిని పీల్చడం మరియు చర్మాన్ని పీల్చుకోవడం ద్వారా పాదరసానికి గురవుతారు. దీని వల్ల చర్మంపై దద్దుర్లు మరియు చర్మవ్యాధులు, మూడ్ స్వింగ్స్, మతిమరుపు, నిరాశ మరియు ఆందోళన, కండరాల బలహీనత వంటి మానసిక ఆరోగ్య సమస్యలు వస్తాయి.

# గోధుమ రవ్వతో ఇలా ఇడ్లీలు చేయండి..



గోధుమ రవ్వతో సాధారణంగా ఉప్మా లేదా గోధుమ రవ్వ స్వీట్ తయారు చేస్తూ ఉంటారు. కానీ గోధుమ రవ్వతో ఇడ్లీ కూడా తయారు చేసుకోవచ్చు. ఎప్పుడూ ఉప్మానే కాకుండా ఇలా డిఫరెంట్‌గా ట్రై చేయండి. అంతే కాకుండా ఇది ఎంతో హెల్దీ కూడా. హెల్దీ బ్రేక్ ఫాస్ట్ కావాలి అనుకునేవారు ఇలా ట్రై చేయొచ్చు. అలాగే త్వరగా కూడా అయిపోయింది. ఇవి రుచిగా, సాఫ్ట్‌గా ఉంటాయి. వెరైటీగా కావాలి అనుకునే వారు గోధుమ రవ్వతో ఇడ్లీలను తయారు చేసుకోండి. వీటిని చట్నీ లేదా సాంబార్‌తో పాటు చేసుకోవచ్చు. ఇందులో క్యారెట్, జీడి పప్పు, తాళింపులు, పచ్చి బఠానీ, టమాటా ఇలా మీకు నచ్చినవి కూడా యాడ్ చేసుకోవచ్చు. మరి ఈ గోధుమ రవ్వ ఇడ్లీలను ఎలా తాయరు చేస్తారు.

**గోధుమ రవ్వ ఇడ్లీలకు కావాల్సిన పదార్థాలు:** గోధుమ రవ్వ, ఆయిల్, తాళింపు దినసులు, తరిగిన కొత్తి మీర, తరిగిన కరివేపాకు, పుల్లటి పెరుగు, క్యారెట్ తురుము, పచ్చి బఠాణీ, వంట సోడా, ఉప్పు, తరిగిన పచ్చి మిర్చి.

**తయారీ విధానం:** ముందుగా కడాయిలో ఆయిల్ వేసి వేడి చేయాలి. ఆయిల్ వేడెక్కాక.. తాళింపు దినసులు, జీడిపప్పులు వేసి వేయించుకోవాలి. ఆ తర్వాత పచ్చి మిర్చి, కొత్తి మీర, కరివేపాకు, క్యారెట్ తురుము, పచ్చి బఠాణీ వేసి బాగా వేయించుకోవాలి. ఆ తర్వాత గోధుమ రవ్వ కూడా వేసి ఓ రెండు నిమిషాలు వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు రవ్వ చల్లారిన తర్వాత ఉప్పు, పెరుగు, వంట సోడా, తగినన్ని నీళ్లు వేసి.. ఇడ్లీ బ్యాటర్‌లా కలుపు కోవాలి. ఇప్పుడు దీనిపై మూత పెట్టి ఓ పావు గంట పక్కన పెట్టాలి.

ఆ తర్వాత ఇడ్లీ రేకులను తీసుకుని.. ఇడ్లీలు వేసి ఉడికించుకోవాలి. మధ్య మధ్యలో వీటిని చూసుకుంటూ ఉండాలి. ఉడికాక స్టవ్ ఆఫ్ చేసి.. సర్వింగ్ ప్లేట్‌లోకి తీసుకోవడమే. వీటిని చట్నీ లేదా సాంబార్‌తో తినొచ్చు. అంతే ఎంతో టేస్టీగా ఉండే గోధుమ రవ్వ ఇడ్లీలు రెడీ. వెరైటీగా కావాలి అనుకుంటే ఇలా ట్రై చేయండి. ఇంకెందుకు లేట్ మీరు కూడా ఓ సారి ట్రై చేయండి. చాలా టేస్టీగా ఉంటాయి.

# కాల్షియం కోసం పాలు మాత్రమే తాగాల్సిన అవసరం లేదు..



మన శరీరంలో క్యాల్షియం లోపం ఎన్నో అనారోగ్యాలకు దారి తీస్తుంది. అందుకే ప్రతిరోజు మనం తినే డైట్ లో క్యాల్షియం కూడా ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. కాల్షియం అనగానే అందరికీ గుర్తొచ్చేది పాలు. కానీ అందరికీ పాలు తాగడం ఇష్టం ఉండదు. క్యాల్షియం అంటే పాలలో మాత్రమే ఉండదు ఇంకా చాలా ఆహార పదార్థాల్లో ఉంటుంది. ఒకవేళ పాలు తాగడం నచ్చకపోతే వారు తమ శరీరంకి ఉపయోగపడే కాల్షియం కోసం వేరే ఆహార పదార్థాలను తీసుకుంటే సరిపోతుంది.

పాలతో తయారు అయ్యే పెరుగు లో కూడా క్యాల్షియం ఎక్కువగానే ఉంటుంది. నిజం చెప్పాలంటే పాల కంటే ఎక్కువ క్యాల్షియం పెరుగులో ఉంటుంది. పెరుగన్నంలో మీకు నచ్చిన ఫ్రూట్స్ కూడా వేసుకొని తినొచ్చు. అందులో ఉండే గుడ్ బ్యాక్టీరియా మన జీర్ణాశయానికి ఎంతో మంచిది.

ఆరెంజ్ జ్యూస్ లో కూడా క్యాల్షియం ఎక్కువగానే ఉంటుంది. కానీ అతిగా ఆరెంజ్ జ్యూస్ కూడా తాగకూడదు. రోజుకి 10 ఔన్స్ ల కంటే ఎక్కువ జ్యూస్ తాగకూడదు అని గుర్తుంచుకోండి.

ఆవు పాలు లేదా గేదె పాలు నచ్చని వారు ఓట్ మిల్క్ కూడా ట్రై చేయొచ్చు. అందులో కూడా కాల్షియం పుష్కలంగా దొరుకుతుంది. ఇంట్లోనే తయారు చేసుకునే ఓట్ మిల్క్ లో ఇంకా ఎక్కువ పోషకాలు ఉంటాయి.

బాదం పాలలో క్యాల్షియం తో పాటు ఫైబర్, మెగ్నీషియం, విటమిన్ ఏ లు కూడా ఉంటాయి. ఒక కప్పు బాదం పాలలో ఆవు పాల కంటే ఎక్కువ క్యాల్షియం ఉంటుంది. ఇంకా బాదంపాలలో క్యాల్షియం మాత్రమే కాక ప్రోటీన్ కూడా ఎక్కువగానే ఉంటుంది. అది కూడా ఆరోగ్యానికి ఎంతో మంచిది.

సోయా పాలల్లో కూడా మంచి కాల్షియం కంటెంట్ ఉంటుంది. అంతే కాక విటమిన్ డి కూడా ఉంటుంది. ఒక కప్పు సోయా మిల్క్ లో 6 గ్రాముల ప్రోటీన్ కూడా ఉంటుంది.

కాల్షియం లెవెల్స్ తగ్గిపోతే మన శరీరం కూడా బాగా నీరశపడిపోతుంది. ముఖ్యంగా బోన్స్ చాలా వీక్ అయిపోతాయి. దానివల్ల ఎముకల సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంది.

తగినంత కాల్షియం లేకపోవడం వల్ల ఎముకల వ్యాధి, అస్టియోపెనియా, హైపోకాల్సెమియా వంటి అనారోగ్యాలు రావచ్చు. పిల్లలలో దీని లోపం ఉంటే వారి అభివృద్ధి లేట్ అవుతుంది. అలాంటి క్యాల్షియం లోపాన్ని ప్రారంభ దశలోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిది.

# థైరాయిడ్ సమస్యా.. ఈ 3 పండ్లను తినే ఆహారంలో చేర్చుకోవాలి




థైరాయిడ్ హార్మోన్లలో అసమతుల్యత వివిధ ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ఈ సమస్య వస్తే మందులు తప్పనిసరిగా ఉపయోగించాల్సిందే.. థైరాయిడ్ హార్మోన్ స్రావం, పనితీరు మందుల ద్వారా నిర్వహించబడుతుంది. అయితే థైరాయిడ్ సంబంధిత సమస్యలన్నీ మందు వేసుకోవడం వల్ల వెంటనే తగ్గే పరిస్థితి కూడా లేదు. హైపోథైరాయిడిజం బరువు పెరగడం, హృదయ స్పందన రేటు మందగించడం, నిరాశకు కారణంగా మారుతుంది. అప్పుడు మందులు ఒక్కటే తీసుకోవడం సరిపోదు. జీవనశైలిలో కూడా చిన్న మార్పులు చేసుకోవాలి. థైరాయిడ్ సమస్యకు తినడం, తాగడం విషయంలో పరిమితులు లేవు. అయినప్పటికీ థైరాయిడ్ రోగులు రోజూ తినే ఆహారంలో కొన్ని రకాల పండ్లను చేర్చుకోవాలి. కొన్ని ఆహారపు అలవాట్లకు గుడ్ బై చెప్పాలి.

**బెర్రీలు:** థైరాయిడ్ సమస్యలను నియంత్రించడంలో యాంటీ ఆక్సిడెంట్లు ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. ఇది థైరాయిడ్ పనితీరును చురుకుగా ఉంచుతుంది. మరియు బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీలు, క్రాన్బెర్రీస్ వంటి పండ్లు శరీరంలోని యాంటీఆక్సిడెంట్ల లోపాన్ని తీర్చగలవు. ఇవి థైరాయిడ్ వల్ల అలసట, బరువు పెరగకుండా కూడా నివారిస్తాయి.

**యాపిల్స్:** యాపిల్స్‌లో విటమిన్లు, మినరల్స్, ఫైబర్ వంటి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. యాపిల్ థైరాయిడ్ గ్రంధిని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తుంది. అలాగే మధుమేహం, కొలెస్ట్రాల్, ఊబకాయం, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులను దూరం చేస్తుంది.

**అవకాడో:** బెంగాల్‌లో అవకాడోకు ఆదరణ రోజురోజుకూ పెరుగుతోంది. అవకాడోలో విటమిన్ కే, ఫోలేట్, విటమిన్ సి, పొటాషియం, విటమిన్ బి5, బి6 , విటమిన్ ఇ వంటి పోషకాలు అధికంగా ఉన్నాయి. థైరాయిడ్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అవకాడోలు మంచి సహాయకారి.

ఈ పండ్లను తినడంతో పాటు.. థైరాయిడ్‌ను అదుపులో ఉంచడానికి కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండాలి. అవి ఏమిటో తెలుసుకుందాం..

సోయా బీన్స్, సోయా ఫుడ్స్ తినడం వల్ల థైరాయిడ్ సమస్యలు పెరుగుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

థైరాయిడ్ సమస్య ఉన్నవారు క్యాబేజీ, క్యాలీఫ్లవర్ వంటి కూరగాయలు తినకపోవడమే మంచిది.


చాలా మందికి కాఫీ లేని రోజు గడవదు. అయితే థైరాయిడ్ సమస్య ఉంటె కాఫీకి దూరంగా ఉండడం మంచిది.

హైపో థైరాయిడిజం సమస్య ఉన్నవారు చక్కెర ఎక్కువగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలి. ఇవి బరువు పెరగడానికి కారణం కావచ్చు.

బిస్కెట్లు, పిజ్జా, బర్గర్లు, పాస్తా, ప్రాసెస్ చేసిన మాంసాలు వంటి ఆహారాలకు దూరంగా ఉండండి. వీటిల్లో సోడియం ఎక్కువగా ఉంటుంది. కనుక థైరాయిడ్ సమస్య ఉన్నవారు తినవద్దు.

థైరాయిడ్ సమస్య ఉంటె పాలు, పెరుగు, జున్ను, పన్నీరు, వెన్నకు దూరంగా ఉండండి. ఇవి హార్మోన్ల అసమతుల్యతకు కారణమని చెప్పవచ్చు.

# రాగి రోటీలు తినడం వల్ల రి ప్రయోజనాలు





రాగులు లేదా తైదులు అనేక పోషకాలను కలిగి ఉన్న ధాన్యం. రాగులతో చేసిన రాగి రోటీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. రాగి రోటీతో కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.

రాగుల్లో జీర్ణక్రియను మెరుగుపరిచి మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది.

రాగి రోటీ తింటుంటే చర్మం కాంతివంతంగా తయారవుతుంది.

రాగుల్లో తక్కువ కేలరీలు, అధిక ప్రొటీన్ వుంటుంది.

రాగుల వినియోగం బరువు తగ్గించడంలో సహాయపడుతాయి.

రాగుల్లో ఐరన్ పుష్కలంగా లభిస్తుంది.

రాగులను తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య తగ్గుతుంది.

రాగులు బ్లడ్ షుగర్ లెవెల్‌ను కంట్రోల్ చేయడంలో సహాయపడుతాయి.

రాగుల్లో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ ఉంటాయి.

రాగులను తీసుకోవడం వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి.

## జేడీ ని హతమార్చడానికి కుట్ర చేస్తున్నది ఎవరు ? : ప్రియాంక దండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో రౌడీ సంస్కృతి విపరీతంగా పెరిగిపోయిందని, రాజకీయ హత్యలు చాలా జరిగాయాయని, దళితులను, సామాన్యులను వైసీపీ ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని, రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నాయకులకు, ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రియాంక దండి ఆరోపించారు. సిబిఐ అధికారిగా వి.వి లక్ష్మీనారాయణ గాలి జనార్ధన్ రెడ్డి అక్రమ మైనింగ్ కేసు విచారించి, అతనిని జైలుకి పంపారని ఆ కోపంతో గాలి జనార్ధన్ రెడ్డి అనుచరుడు నంబలా రాజేష్ సిబిఐ మాజీ లక్ష్మీనారాయణని అంతమోందించాలని చూస్తున్నాడని, ఎన్నికల సమయంలో రాజేష్ వైసీపీ ఉత్తర నియోజకవర్గ అభ్యర్థితో ఉండడం పలు అనుమానాలకు దారి తీస్తోందని, కేకే రాజుకి గాలి జనార్ధన్ రెడ్డికి ఉన్న సంబంధం ఏంటని ఆమె ప్రశ్నించారు. పోలీస్ వారు నంబలా రాజేష్, కేకే రాజు కదలికల పైన నిఘా పెట్టాలని ఆమె విజ్ఞప్తి చేసారు. వైసీపీ గెలిస్తే ప్రశాంత విశాఖ భవిష్యత్తులో దోపిడీ దారుల వసం కాబోతోందని, విశాఖ భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని ఓటు వెయ్యాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

## ఘనంగా జరిగిన రంగసాయి నాటక గ్రంథాలయం 12వ వార్షికోత్సవ వేడుకలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశ నాటక రంగ చరిత్రలో 11 వేల నాటక పుస్తకాలతో తొలి నాటక గ్రంథాలయంగా పేరుగాంచి ఔత్సాహిక నాటక రచయితలు కు రంగస్థల కళాకారులందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉన్నటువంటి ఈ గ్రంథాలయం 2012 లో ఇదే రోజు విశాఖపట్నం - దొండపర్తి లో కేవలం 11 వందల నాటక పుస్తకాలతో ప్రారంభించబడి నేడు సుమారు 11 వేల భారతదేశ నాటక భాండాగారం అయింది ఈ రంగసాయి నాటక గ్రంథాలయం. సంస్థ 12వ వార్షికోత్సవం వేడుకలను విశాఖపట్నం టి.యస్.ఆర్. కాంప్లెక్స్ లోగల రంగసాయి నాటక గ్రంథాలయం నందు శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఘనంగా నిర్వ హించుకుంది. ఈ సందర్భంగా విశాఖ ప్రముఖ రంగస్థల కళాకారులును ఆత్మీయ సత్కారం తో గౌరవించింది. వీరు ప్రముఖ నటి, దర్శకురాలు, గరుడ, కందుకూరి అవార్డు గ్రహీత శ్రీమతి హుస్సేన్ జహాన్ బేగం, (సంధ్యా ప్రియదర్శిని)., ప్రముఖ పౌరాణిక నటులు, సంగీత దర్శకులు, నంది అవార్డు గ్రహీత బగాది విజయ సారథి., రచయిత, నటులు, దర్శకులు, జర్నలిస్టు, బంగారు నంది అవార్డు గ్రహీత డేవిడ్ రాజు., రచయిత, నటులు, సినీ దర్శకు లు, ఆకాశవాణి విశాఖపట్నం డా. సాంబశివ రావు కండ్రాతి. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా సంస్కార భారతి దక్షిణమధ్య క్షేత్ర ప్రముఖ్ వి. శేఖర్, హిమబిందు సుబ్బారావు, నాటకరంగ ప్రముఖులు వారై నాంచారయ్య, యస్.వి.యల్. యన్. ప్రసాద్, మేడా మస్తాన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు అయలసోమయాజుల రామ జోగారావు, చింతా ప్రభాకరరావు, అరుణ్ జీ, జబర్దస్త్ ప్రకాష్ పాల్గొన్నారు. సభానిర్వహణ సారథి గా సీనియర్ జర్నలిస్టు నాగనబోయిన నాగేశ్వరరావు (యన్.యన్. ఆర్.) వ్యవహరించారు. సహాయకులుగా శివజ్యోతి, నవరస మూర్తి, చిన్నబాబు, తేజ, దేవి, వియ్యపు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. సత్కార గ్రహీతలు అందరూ ప్రసంగించి గ్రంథాలయ వ్యవస్థాపకుడు బాదంగీర్ సాయిని అభినందించి, కృతజ్ఞతలు తెలియజేశారు.

## దక్షిణంలో ఫ్యాన్ స్పీడ్ కి కొట్టుకుపోతున్న కూటమి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దక్షిణ నియోజకవర్గంలో తిరుగుతున్న ఫ్యాన్స్ స్పీడ్ కి కూటమి కొట్టుకపోవడం తప్పదని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ చంద్రబాబు అండ్ కో పై ధ్వజమెత్తారు. 27 వార్డు వైసీపీ అధ్యక్షుడు సర్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వాసుపల్లి గణేష్ కుమార్ రెండవ రోజు ప్రచారం ఉత్సాహంగా సాగింది. ఆయనతోపాటు జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, మాజీ కార్పొరేటర్లు రవిరాజు, పద్మనాభం అమ్మాజీ తదితర ముఖ్య నాయకులు పాల్గొని వాసుపల్లికి బొత్స ఝాన్సీని గెలిపించుకోవాలని విస్తృత ప్రచారం చేశారు. 27వార్డు నెహ్రూ బజార్ నుండి ప్రచారం ప్రారంభించి కళా ఆస్పత్రి లైన్, శ్రీనగర్, అమర్ నగర్, తదితర ప్రాంతాలలో ప్రజలను ఆప్యాయంగా పలకరించి వైసిపి ప్రభుత్వానికి గెలిపించుకోవాలని కోరారు. విశాఖ పౌర గ్రంథాలయం రోడ్డు

రజక కాలనీ ధోబి ఘాట్ లో వాసుపల్లి గణేష్ కుమార్ బట్టలుతికి ఆకట్టుకున్నారు. ధోబి ఘాట్ల అభివృద్ధికి కృషి చేశామని, రజకులతో సాదరబాధలు తెలుసుకొని కాసేపు ముచ్చటించారు. అడుగడుగునా మహిళలు స్థానికులు పూలమాలలు వేసి హారతులు ఇచ్చి స్వాగతించారు. వాసుపల్లి విజయం ఖాయమని, జగనన్న పాలన వాసుపల్లి సేవలు మరింత ఉన్నత స్థాయిలో అందలం ఎక్కిస్తాయని స్థానికలు ముక్తకంఠంతో తెలిపారు. ప్రజలను పలకరిస్తూ పిల్లలతో ఆడుకుంటూ ఉత్తేజ పరిచారు. కళా ఆసుపత్రి లైన్లో మహిళలతో కొలాయి నీళ్ల పడుతూ వాసుపల్లి ముచ్చటించారు. అశోక్ నగర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిట్టిబోయిన శివ , మద్ది శివరెడ్డి, అజయ్, అశోక్ గురుమూర్తి, జి. అప్పలరెడ్డి, కనకమహాలక్ష్మి, సింహాద్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన ద్రోణంరాజు చరణ్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ద్రోణంరాజు మనవడు, వైసీపీ నేత ద్రోణంరాజు చరణ్ రోజు దక్షిణ నియోజకవర్గ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ జనసేన పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. వంశీకృష్ణకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు , వంశీ గెలుపే లక్ష్యంగా తాను, తన కుటుంబం పని చేస్తామని అన్నారు.

## సీతంరాజు సుధాకర్ విశాఖ రాజకీయాల్లో పెనుసంచలనాలు సృష్టిస్తారు: తిరుమల దేవి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ దక్షిణ నియోజక వర్గంలో విశేష ప్రజాదరణ కలిగిన సీనియర్ నేత సీతంరాజు సుధాకర్ రాకతో టీడీపీ,బీజేపీ బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీ కృష్ణ శ్రీనివాస్ గెలుపు ఖాయమైందని విశాఖ టిడిపి పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి అన్నారు. శనివారం సీతంరాజు సుధాకర్‌ను విశాఖ టిడిపి పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, జీవీఎంసీ 33 వ వార్డు క్లస్టర్ ఇన్చార్జ్, టిడిపి రాష్ట్ర బీసీ గరవ సామాజిక వర్గం సాధికారిక సమితి సభ్యురాలు తిరుమల దేవి చక్రవర్తి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో మరియు గులాబీ పువ్వుల గజమాల సత్కరించి విల్లూరి చిన్నతల్లి ట్రస్ట్ జ్ఞాపిక బహుకరించారు. ఈ సందర్భంగా చక్రవర్తి దంపతులు మాట్లాడుతూ తన సేవ కార్యక్రమాలతో దక్షిణ నియోజక వర్గ ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న రాజకీయ దురంధరుడు సీతంరాజు సుధాకర్ విశాఖ రాజకీయాల్లో పెనుసంచలనాలు సృష్టిస్తారన్నారు.సామాన్య కార్యకర్తల నుంచి నాయకులందరూ అభిమానించే సుధాకర్ నేతృత్వంలో అత్యధిక మెజారిటీతో విశాఖ దక్షిణ నియోజకవర్గంలో వంశీ కృష్ణ శ్రీనివాస్ గెలుపొందుతారన్నారు. సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో టీడీపీ, జనసేన,బీజేపీ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్, విశాఖ ఎంపీ అభ్యర్థి ఎం శ్రీ భరత్‌ల గెలుపుకు నాయకులు, కార్యకర్తలు అలుపెరగని కృషిచేయాలని కోరారు. గెలుపు తెలుగుదేశానిదే అని, బరితెగించిన ప్రత్యర్థి ఆగడాలు అడ్డుకోవాలంటే కౌంటింగ్ వరకు టీడీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ ,29వ వార్డ్ కార్పొరేటర్ ఉరుకూటి నారాయణరావు 33వ వార్డు యూనిట్ ఇన్చార్జ్ గందా సత్య,బూత్ బిఎల్ఎ లు పొట్నూరు మీనాక్షి,సింగంపల్లి మాధవి,ఎల్ దుర్గా,సిహెచ్ వెన్నెల, గుగ్గులం అరుణ ,భరత్ కుమార్, రజిని, శిరీష, యశోద, బొడ్డేటి దామోదర్,సూరిశెట్టి శంకర్రావు,పొలిమేర ఆదినారాయణ, రజిని, గౌరీ వార్డు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసం వైసీపీనే గెలిపించండి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ అనకాపల్లి పరిధిలోని 82 వార్డు లో కార్పొరేటర్ మందపాటి సునీత జానకి రామరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ సిపి పార్టీ ఇంటింటికి ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేసింది. ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్ లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. సందర్భంగా కార్పొరేటర్ సునీత మాట్లాడుతూ. పేదవారి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ప్రజలనుఆమె కోరారు. . అనకాపల్లి జిల్లా అభివృద్ధి చెందాలంటే స్థానిక నాయకుడినే గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో. వైఎస్ఆర్సిపి నాయకులు. దాడి బోగలింగం, ఆడారికిషోర్, గొన్న బత్తుల వెంకటరమణ కాండ్రేగుల సతీష్ కుమార్, దాడీ సూరిబాబు, మద్దాల గణేష్, పొలమర శెట్టిశ్రీను, కాండ్రేగుల జగ్గారావు, కాండ్రేగుల రామకృష్ణ, గైపూ రి రాజు, మొగలపల్లి సుబ్బారావు, కర్రి భాస్కరరావు, సోమాదుల హేమ, పలకా సత్యనారాయణ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల ఊంజల సేవ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం లో ఉన్న శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ గౌరీ పరమేశ్వరుల 191వ ఊంజల సేవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమమునకు దేవాలయ అర్చకులు. అంపోలు గోపాల కృష్ణ శర్మ , పొందూరు సూర్య నారాయణ శాస్త్రి,శేషు, సాయి, వేదవిదులైన పండితులచే నిర్వహించ బడినది. ఈ ఉంజల్ సేవలో పాల్గొన్న కాండ్రేగుల మురళీకృష్ణ చంద్రకళ దంపతులు, కుటుంబ సభ్యులు, అతిథులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, తిమ్మా పాత్రునీ చక్రవర్తి ఆధ్వర్యంలో శ్రీ అన్నమాచార్య వాగ్దేయ వరదాయిని బృంద సభ్యులచే జానపద నృత్యాలు శివ కీర్తనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి,.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్, మాజీ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## అరుణాచలంలో ఉదయం నుండి రాత్రి దాకా భోజనాలు ఎక్కడెక్కడ లభించును అనే ఇన్ఫర్మేషన్ సేకరించి పొందుపరుస్తున్నాం అవసరం ఉన్నవాళ్లు ఉపయోగించుకోండి

1. ఉదయం 5:00 నుంచి 5:30 లోపు శేషాద్రి అశ్రమం దగ్గర్లో తిరువడు దురై ఆటో వస్తుంది. (కామాక్షి గుడి దగ్గరనుండి వరుణ లింగం వరకు వెళ్తుంది) ఈ ఆటోలో వేడివేడి ఇడ్లీ సాంబారు, హెర్బల్ టీ లభించును.
2. ఉదయం 7.45 గంటలకు అతిథి ఆశ్రమం ముందు యోగిరాం సూరత్ కుమార్ ఆశ్రమం పక్కన మీనమ్మ అని ఒక అవిడ వేడి వేడి ఇడ్లీ చట్నీ సాంబార్ ఇస్తారు. ఇక్కడ ప్లేట్స్ మీరే తీసుకొని వెళ్లాలి.
3. ఉదయం 8 గంటలకు యమాలింగం పక్కన టిఫిన్ పెడతారు.
4. ఉదయం 8 గంటలకు 63 నాయనర్లు గుడి దాటాక షేడ్ (వరుణ లింగం దగ్గర)లో సుకినోభవ ట్రస్టు వారు వేడివేడి టిఫిన్ అప్పుడప్పుడు ఫ్రూట్స్ ఇస్తారు.
5. ఉదయం 8 గంటలకు 63 నాయనర్లు గుడి వారు ప్రసాదం ఇస్తారు.
6. ఉదయం 8 గంటలకు వళ్ళలార్ (రమణ ఆశ్రమం డిస్పెన్సెర్ ముందు) నందు టిఫిన్ పెడతారు
7. ఉదయం 7:30 నుండి చంద్ర లింగం దాటిన తరువాత (అధికార నందికి ముందు) కుడివైపు వళ్ళలార్ వాళ్ళు గంజి పొస్తారు.
8. ఉదయం 8 గంటలకు సౌత్ గోపురం ముందు వున్న వినాయక గుడిలో గంజి పొస్తారు.
9. ఉదయం 9:00 గంటలకు యోగిరాం సూరత్ కుమార్ ఆశ్రమం వారు టిఫిన్ పెడతారు.
10. ఉదయం 9:30 గంటలకు రమణ మహర్షి ఆశ్రమం నందు పెరుగన్నం, సాంబార్ అన్నము పెడతారు.
11. ఉదయం 11 గంటలకి యమలింగం దాటిన తర్వాత నంది పక్కన రుద్రాక్ష స్వామి వారు భోజనం ఇస్తారు.
12. ఉదయం 11 గంటలకి రాఘవేంద్ర స్వామి గుడిలో నిత్యగ్ని ట్రస్టు వారు భోజనం పెడతారు.
13. ఉదయం 11:15 గంటలకు యోగిరాం సూరత్ కుమార్ ఆశ్రమంలో సాధువులకు (పర్మిషన్ తీసుకున్న వారికి) మాత్రమే భోజనం పెడతారు.
14. ఉదయం 11:30 గంటలకు ఆది అన్నామలై గుడిలో భోజనం లభించును.
15. ఉదయం 11:30 గంటలకు నీర్ అన్నామలై గుడి వెనకాల జీవ కారుణ్య, వల్లలార్, ఇంకొక ఆశ్రమం వుంది ఈ మూడు ఆశ్రమాలలో భోజనం లభించును.
16. 12:00 గంటలకు సద్గురు ట్రస్ట్ (సద్గై స్వామి) నందు భోజనం లభించును.
17. 12:00 గంటలకి టెంపుల్ దగ్గర గాంధీ బొమ్మ వెనకాల సాదు సదం (సత్రం) గ్రిల్స్ ఉంటాయి అందులో సాధువులకు మాత్రమే భోజనం లభించును ఐదు నిమిషాలు తక్కువ పన్నెండు గంటలకల్లా అక్కడికి వెళ్లాలి నిమిషం అటు ఇటు అయినా లోపలికి రానివ్వరు.
18. 12:00 గంటలకు అన్నామలై మెయిన్ గుడి భోజనం లభించును దీనికి క్యూ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ముందే వెళ్లి నిల్చోగలరు రోజుకి 3 బంతులకు భోజనం పెడతారు.
19. 12:00 గంటలకు వళ్ళలార్ (రమణ ఆశ్రమం డిస్పెన్సెర్ ముందు) నందు భోజనం పెడతారు.
20. 12:00 గంటలకు శేషాద్రి ఆశ్రమంలో పెరుగన్నం, సాంబార్ అన్నము లభించును.
21. 12:00 నుండి చంద్ర లింగం దాటిన తరువాత (అధికార నందికి ముందు) కుడివైపు వళ్ళలార్ వాళ్ళు భోజనం పెడతారు.
22. 12:30 గంటలకు యోగిరాం సూరత్ కుమార్ ఆశ్రమంలో పెరుగన్నం, సాంబార్ అన్నము లభించును.
23. గిరివలం రహదారిలో ఉదయము మధ్యాహ్నము సాయంత్రము ఆహార వాహనం బండ్లు తిరుగుతూ ఉంటాయి మీకు కనబడినప్పుడు మీరు ఆపి తినవచ్చు.
24. పెద్ద గుడి దగ్గర రాజగోపురం ముందు ఎడమవైపు కుడివైపు మెయిన్ రోడ్ లో ఉదయం పూట, సాయంత్రం పూట ఎవరో ఒకరు బండి మీద ప్రసాదం పెడుతూనే ఉంటారు.
25. సౌత్ గోపురం ముందున్న రోడ్ లో కామాక్షి గుడి దాటాక వచ్చే ఎడమ పక్క రహదారిలో కొంచెం ముందుకు వెళ్ళాక ఆవులు కట్టేసి ఉంటాయి అక్కడ ఉదయం పూట టిఫిన్ పెడతారు, మధ్యాహ్నం పూట భోజనం పెడతారు, సాయంత్రం పూట భోజనం పెడతారు.
26. గిరి వలం రహదారిలో రోడ్డుకి అటువైపు ఇటువైపు ఎన్నో ఆశ్రమాలు ఉన్నాయి అన్ని ఆశ్రమాలలో అప్పుడప్పుడు (డోనార్స్ వున్నప్పుడు) భోజనం పెడుతూనే ఉంటారు.
27. 4గంటలకు అతిథి ఆశ్రమం (యోగి రాం సూరత్ కుమార్ ముందు) వాళ్ళు సాధువులకు టిఫిన్ పాకెట్స్ ఇస్తారు.
28. సాయంత్రం 5 గంటలకు పలకొత్తు శక్తి అమ్మ గుడి వెనుక చపాతీ కానీ ఇడ్లీ కానీ పాకెట్స్ (పర్మిషన్ తీసుకున్న వాళ్లకు లోపల) ఇస్తారు.
29. సాయంత్రం 5 నుండి 63 నాయనర్ ట్రస్ట్ (సద్గురు ట్రస్ట్ ఎదురు, వరుణ లింగం వెళ్ళాక ముందు ఎడమవైపు) వాళ్ళు సాంబార్ రైస్ పెడతారు.
30. సాయంత్రం 6 గంటల నుండి సద్గురు ట్రస్ట్ (సద్గై స్వామి) బండి గిరివలం రోడ్ లో భోజనం పెడుతూ శేషాద్రి ఆశ్రమం వరకు వస్తారు.
31. సాయంత్రం 6:00 గంటలకు శేషాద్రి స్వామి వారి హారతి తరువాత ప్రసాదం పెడతారు.
32. సాయంత్రం 6:00 నుండి 6:30 గంటల వరకు అగస్తియర్ ఆశ్రమం నందు చపాతీ ఇస్తారు, వీరు ఉదయం 7:00 గంటలకు టిఫిన్ ఇస్తారు, 11:00 గంటల నుండి బోజనం పెడతారు. వీరికి ఇప్పుడు ఫండ్స్ లేవు కనుక చపాతీ మాత్రమే ఇస్తున్నారు. ఈ ఆశ్రమం నాన్నగారి ఆశ్రమం దగ్గర వుంది.
33. సాయంత్రం 7:30 గంటలకు కొడిస్వామి (వరుణ లింగం వెళ్ళాక ముందు ఎడమవైపు) వారు ప్రసాదం పెడతారు.
34. యోగిరాం సూరత్ కుమార్ ఆశ్రమంలో మార్నింగ్ నుండి రాత్రి 8 వరకు చిన్న కప్ లో ప్రసాదం పెడుతూ వుంటారు.
35. ముక్కు పొడి స్వామి దగ్గర మార్నింగ్ 7:30 కి పొంగలి చిన్న కప్, సాయంత్రం 4కి శెనగలు కప్ ఇస్తారు.
36. ప్రతి ఆదివారం సాయంత్రం 6గంటలకు గిరివలం రహదారిలో పంచముఖ దర్శనం దాటిన తర్వాత టీవీఎస్ షో రూమ్ వస్తుంది ఆ షో రూమ్ ముందు ఇడ్లీ పెడతారు చట్నీ సాంబార్ తో చాలా బాగుంటుంది ఆ సమయంలో ఆ రోజు మీరు అక్కడ ఉంటే ఆరగించవచ్చు
37. ప్రతి మంగళవారం ఉదయం 11 గంటలకి అతిథి ఆశ్రమం పక్క సందులో యోగిరాం శరత్ కుమార్ ఎదురు సందులో ఫార్నర్స్ సాధువుల కొరకు ఫుడ్ పాకెట్స్ ఇస్తారు.
38. ప్రతి నేల పునర్వసు నక్షత్రం రోజు రమణ మహర్షి ఆశ్రమంలో 11:00 గంటలకు అందరికీ లోపల బొజనం ఇస్తారు. అలాగే పర్మిషన్ తీసుకున్న వారికి కూడా బొజనం పెడతారు.
39. ప్రతి నేల మృగశిర నక్షత్రం రోజు ఈశాన్య జ్ఞాన దిశికర్ ఆశ్రమంలో ప్రసాదం ఇస్తారు. ఈ ఆశ్రమంలో మహేశ్వర పూజ జరిగినప్పుడు అందరికీ బొజనం ఇస్తారు.
40. తిరుమంజన (సౌత్) గోపురం నుండి గిరీవలం రహదారిలో కన్మణి మెడికల్ షాప్ దాటాక అమ్మ క్యాంటీన్ వుంది అక్కడ రూపాయికి ఒక ఇడ్లీ, 5 రుపయాలకు పొంగలి పెడతారు ఉదయం 7:00కి మొదలు అవుతుంది.
41. ప్రతి నెల రెండు సార్లు ప్రదోషం జరుగుతుంది సాయంత్రం 6:00 గంటలకు అధికార నంది దగ్గర ప్రసాదం ఇస్తారు
42. ప్రతి నెల రెండు సార్లు ప్రదోషం జరుగుతుంది సాయంత్రం 7:30 గంటలకు సింహ నంది (మౌన స్వామి ఎదురుగా, రాజ రాజేశ్వరీ గుడి దాటాక)దగ్గర రైస్ ఇస్తారు.ఇంకా గిరివలం వెళ్ళేటప్పుడు అపుడప్పుడు ఎవరో ఒక్కరూ ఫుడ్ పెడుతూనే వుంటారు.

స్పెషల్ రోజులలో ఇంకా చాలా మంది భోజనం పెడుతుంటారు.

ఎక్కడకు వెళ్ళినా ఒక 15 నిమిషాలు ముందు వుండండి Q వుంటుంది.

## వడగాల్పుల నుండి రక్షణ పొందే విషయమై ప్రజల్లో అవగాహన కల్పించాలి



**విజయనగరం:** విజయనగరంలో నూతనంగా నిర్మించబడ్డ ఐఎంఎ భవనం, భారతీయ వైద్యుల సంఘం(ఐఎంఎ) జాతీయ అధ్యక్షుడు డా.అశోకన్‌చే ఈనెల 28వ తేదీ ఆదివారం ప్రారంభించబడుతుంది. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో అమలు కావాల్సిన ఆరోగ్య మ్యానిఫెస్టో, వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు,ప్రజలకు ఉత్తమ వైద్య ఆరోగ్య సేవల ప్రాప్తి తదితర అంశాలపై చర్చ జరగనుంది.ఈ కార్యక్రమానికి స్వతహాగా వైద్యులైన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్, డా.డి.వి.జి. శంకరరావుని ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా. జేసీ నాయుడు,ప్రభుత్వ వైద్య కళాశాల ఆచార్యులు డా.అప్పల నాయుడు కమిషన్ క్యాంపు కార్యాలయంలో కలిసి కార్యక్రమంలో పాల్గొనమని ఆహ్వానించారు.

ఈ సందర్భంగా తీవ్ర వేడిమి వాతావరణం నెలకొన్న దృష్ట్యా ప్రజలు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను,ప్రాథమిక చికిత్సలను ఐ ఎం ఎ వైద్యులు వివిధ మాధ్యమాల ద్వారా, నేరుగా విస్తృత ప్రచారం ద్వారా తెలిపే కార్యక్రమాలను నిర్వహించాలనీ చైర్మన్ సూచించారు.

## 28మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్న డిపిఎస్‌టి

**ఎస్.రాయవరం, (విశాఖ సమాచారమ్):** మండలంలో ఒమ్మవరం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల దగ్గర అక్రమంగా ఉన్న 28 మద్యం సీసాలను గురువారం నాడు జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం స్వాధీనం చేసుకుని వారిద్దరిని ఎస్ రాయవరం పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ బృంద సభ్యులు సబ్ ఇన్స్పెక్టర్ బి.నాగకార్తీక్ మీడియాకు తెలియజేశారు. వారు చెప్పిన వివరాల ప్రకారం పెనుగొల్లు ధర్మవరం గవర్నమెంట్ రిటైల్ అవుట్ లెట్ షాపుకు చెందిన సూపర్వైజర్ శివకుమార్, సేల్స్ మ్యాన్ వెంకటేష్, నాగేంద్ర కుమార్ లు ప్రతి బాటిల్ పై 20 రూపాయలు అదనంగా తీసుకొని సుమారు రూ. 3060లు విలువ చేసే 20 మద్యం బాటిల్స్ ఇచ్చినట్లు మొదటి వ్యక్తి తెలిపారన్నారు.రెండో వ్యక్తీ వద్ద నుంచి రూ. 1224ల విలువ చేసే 8 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడులలో జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అధికారి పి.వి.ఎల్.ఎన్ గంగాధర్ రావు, ప్రొహిబిషన్, ఎక్సైంజ ఇన్స్పెక్టర్ కె.సూర్య కుమారి, వస్తు, సేవా పన్నుల అధికారి ఎస్ వి ప్రసాదరావు, సబ్ ఇన్స్పెక్టర్ బి.నాగ కార్తీక్, కానిస్టేబుళ్లు ఎమ్. రమణ, పి.శ్రావణ్ కుమార్ లు ఉన్నారు.

## నిత్యవసర వస్తువులు బట్టలు పంపిణీ చేసిన సినీ దర్శకుడు నెక్కిన త్రినాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయములో శనివారం బోగాపురపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో ప్రముఖ సినీ దర్శకుడు నెక్కిన త్రినాధరావు పుట్టినరోజు సందర్భంగా లక్ష్మీ గణపతి హెూమం నిర్వహించారు. త్రినాధ రావు ముందుగా అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అయను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన సినిమా థియేటర్లో పనిచేస్తున్న సిబ్బందికి నిత్యవసర వస్తువులను, బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ఆలయ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 50 మంది యువకులు వైసీపీ నుంచి జనసేనకు చేరిక





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక విజయ రామరాజుపేట ప్రాంతాలలో శనివారం ఉదయం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ గడపగడపకు ప్రచారం జోరుగా సాగింది. ఈ కార్యక్రమంలో కొణతాలకు పెద్ద ఎత్తున ప్రతీ ఇంట మహిళలు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికి మా ఓటు మీకే అంటూ రామకృష్ణ కి భరోసా ఇచ్చారు. మీ పిల్లలు భవిష్యత్తు బాగుండాలి అన్న మన ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా కూటమి ప్రభుత్వం వస్తేనే మన అభివృద్ధి చెందుతామని కనుక మీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు గాజు గ్లాస్ గుర్తుపై అలాగే మన ఎంపీ అభ్యర్థి సీఎం.రమేష్ కి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ ప్రచారంలో విజయరామరాజు పేటకు చెందిన కసిరెడ్డి శ్రీనివాసరావు (వాసు) మరియు వాడిబోయిన సత్తిబాబు ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువకులు వైసీపీ నుంచి జనసేన కండువా కప్పుకొని పార్టీలో చేరారు వీరికి కొణతాల రామకృష్ణ జనసేన కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు కొణతాల అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపి నుండి వైసీపీలోకి చేరిన పలువురు నాయకులు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మలసాల భరత్ కుమార్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని తగరంపూడి గ్రామంలో అనకాపల్లి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ సమక్షంలో శుక్రవారం టిడిపి నాయకులు యాదగిరి రామచంద్రరావు తో పాటు యాదగిరి బాబ్జి, బొడ్డు కనక, గంట పోలినాయుడు, గొలగన భాస్కరరావు, మిస్క ఏసు, గొల్ల గాని హరి, ముమ్మిని ఈశ్వరరావు సుమారు 20 మంది టిడిపి కార్యకర్తలు వైసీపీలో చేరారు. వీరికి భరత్ కుమార్ పార్టీ కండువా వేసి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు.. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ను పార్టీ అధిష్టానం ఎప్పుడు విస్మరించిందని వారికి కష్టసుఖాల గురించి ఆలోచిస్తుందని చెప్పారు వైసీపీలో ఉన్న నాయకులకు కార్యకర్తలకు సమాజంలో గౌరవ మర్యాదలు ఉంటాయని తెలియజేశారు..యాదగిరి రామచంద్రరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు మెచ్చి వైసిపి లోకి రావడం జరిగిందని చెప్పారు..రానున్న ఎన్నికలలో భరత్ కుమార్ గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పారు..ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీగొర్లి సూరిబాబు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవిందా, గ్రామ సర్పంచ్ యాదగిరి అప్పారావు, వైస్ ఎంపీపీ అయితి ఆనంద రాము, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్నంశెట్టి సత్యనారాయణ, మాజీ వైస్ సర్పంచ్ నాగులపల్లి నరసింహనాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ నందవరపు శ్రీను మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అత్యంత వేగవంతమైన ఎంట్రీ లెవల్ 5జీ స్మార్ట్‌ఫోన్..

**● రియల్‌మీ సీ65 5జీ ఆవిష్కరణ ● దీని ధర రూ. 9999 నుంచి ప్రారంభం**




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రియల్ మీ అనేది అత్యంత నమ్మకమైన స్మార్ట్ఫోన్ సేవలు అందించే సంస్థ. ఈరోజు రియల్ మీ సీ65 5జీ, కొత్త ఎడిషన్ ని ఛాంపియన్ సిరీస్ అయిన రియల్ మీ సి సిరీస్ కి అందించింది. ఈ కొత్త స్మార్ట్ఫోన్ అనేది ఆధునిక ఫీచర్స్, మెరుగైన డిజైన్, ఆఫర్స్ ని అందిస్తుంది. రియల్ మీ సి సిరీస్ పరిశ్రమలో త్వరగా చార్జ్ అయ్యే ఫీచర్ తో, కెమెరా టెక్నాలజీ, డిజైన్ యాస్థటిక్స్ తో ఉండనుంది. ప్రతి ఒక్క సి సిరీస్ స్మార్ట్ఫోన్ కొత్త జెనరేషన్ ను దాని లీడింగ్ విభాగం నుంచి మెరుగైన టెక్నాలజీ ఉత్తేజాన్ని ఇచ్చే అప్గ్రేడ్ లతో నాలుగు క్లిష్టమైన విభాగాలైన ఛార్జింగ్, కెమెరా, స్టోరేజ్, డిజైన్ మధ్య తేడా మెరుగైన రీతిలో చూపిస్తున్నాయి.

రియల్ మీ లో ప్రతి వ్యక్తికి సాంకేతిక శక్తితో సాధికారత కల్పించాలని విశ్వసిస్తున్నాము మరియు మా ప్రసిద్ధ రియల్ మీ సి సిరీస్‌కి అద్భుతమైన జోడింపు అయిన రియల్ మీ సీ65 5జీ ని సగర్వంగా ఆవిష్కరిస్తున్నందున ఈ రోజు మా ఆవిష్కరణల ప్రయాణంలో ఒక నిర్ణీత క్షణాన్ని సూచిస్తుంది. మీడియా టెక్ డిమెన్సిటీ 6300 5G చిప్‌సెట్‌ను కలిగి ఉన్న ప్రపంచంలోని మొట్టమొదటి స్మార్ట్‌ఫోన్‌గా, రియల్ మీ సీ65 5జీ అత్యుత్తమ పనితీరు అధునాతన ఫీచర్‌లతో వినియోగదారుల అనుభవాన్ని పునర్నిర్వచించటానికి సెట్ చేయబడింది. మా రియల్‌మీ సి సిరీస్ ఎల్లప్పుడూ ఎక్కువ మంది వ్యక్తులకు వినూత్న సాంకేతికతను అందజేస్తుంది. అందుబాటులో ఉన్న ధర వద్ద అధునాతన ఫీచర్‌లతో, ఈ సిరీస్ నిజంగా పరిశ్రమలో తనదైన ముద్ర వేసింది అని లాంచ్ గురించి మాట్లాడుతూ రియల్ మీ ప్రతినిధి అన్నారు.

మీడియా టెక్ డిమెన్సిటీ 6300 ముఖ్యమైన స్ట్రీమ్ లాలి వేగవంతమైన గేమింగ్ ని, ఆకర్షించే కెమెరా ని మరియు టి ఎస్ ఎం సి 6nm క్లాస్ చిప్ తో విస్తరించే బ్యాటరీ జీవితాన్ని అందిస్తాయి," అని మీడియా టెక్ యొక్క మార్కెటింగ్ మరియు కమ్యూనికేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ అనుజ్ సిద్ధార్థ అన్నారు. "మీడియా టెక్ డిమెన్సిటీ 6300 రియల్ మీ C65 5G తో పాటు మీడియా టెక్ అఅల్ట్రా సేవ 3.0ం ని అందిస్తుంది.

## 600 కోట్ల విలువ చేసే ప్రపంచంలోనే అత్యంత విలువైన వజ్రపు వినాయక విగ్రహం




సూరత్‌లో వజ్రాల వ్యాపారం చేస్తున్న కనుభాయ్ అసోడియా ఇంట్లో ఉన్న గణేష్ విగ్రహం ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన విగ్రహంగా రికార్డ్ చేయబడింది. వజ్రం బరువు 105 క్యారెట్లు మరియు విగ్రహం బరువు 182.3 క్యారెట్లు, ఈ వజ్రం స్వయంభువుగా ఉంటుంది.

12 సంవత్సరాల క్రితం బెల్జియం నుండి తనకు వచ్చిన ముడి వజ్రాలలో ఈ వజ్రం ఒకటి అని కనుభాయ్ చెప్పారు. నేడు, వినాయకుడు వారి ఆరాధ్య దైవంగా మారారు. వినాయకుడి ఆకృతి స్వయంచాలకంగా ఏర్పడితే, దానిని స్వయంభూ గణేశ అని అంటారు.

కానుభాయ్ విశ్వాసానికి విలువ ఇవ్వలేనందున ఈ విగ్రహానికి విలువ ఇవ్వడానికి ఎటువంటి కారణం లేదని చెప్పారు. అయితే, వజ్ర వ్యసనపరులు ఈ వజ్రం విలువ రూ .600 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేశారు.

అతను విగ్రహం కోసం అనేక ఆఫర్లను అందుకున్నాడు కానీ అతను దానిని విక్రయించనని చెప్పాడు. గణేశుడిని పూజించాలని అతని కుటుంబం మరియు బయటి వ్యక్తులను కోరిన తరువాత అతను కొన్ని రోజులు ముంబైలోని ప్రసిద్ధ సిద్ధివినాయక్ ఆలయంలో విగ్రహాన్ని ఉంచాడు.

ఈ విగ్రహానికి నివాళులర్పించడానికి దేశ, విదేశాల నుంచి చాలా మంది ప్రముఖులు సూరత్‌కు వచ్చారని కూడా కనుభాయ్ చెప్పారు.

మార్కెట్ ధర లో, ఈ విగ్రహం కోహినూర్ వజ్రం కంటే ఖరీదైనది. కోహినూర్ వజ్రం బరువు 105 క్యారెట్లు మరియు విగ్రహం బరువు 182.3 క్యారెట్లు.

## స్వీప్ గోడపత్రికలను ఆవిష్కరించిన కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం:** జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచడం, శతశాతం ఓటింగ్ నమోదు చేయించే దిశగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి ప్రత్యేక చర్యలు చేపట్టారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లను చైతన్య పరిచేందుకు కృషి చేస్తున్నారు. ఇప్పటికే పింఛన్ దారులు, దివ్యాంగులు, హిజ్రాలు, యువత కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఓటు గొప్పదనాన్ని వివరిస్తూ కలెక్టరేట్ వద్ద సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసారు. మోడల్ పోలింగ్ బూత్ ఏర్పాటు చేసి, ఓటింగ్ ప్రక్రియ పై పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నారు. ఫ్లాష్ మాబ్ ద్వారా పెద్ద ఎత్తున యువతను ఆకర్షించి, ఓటు వేయడం పౌరుల బాధ్యతగా ఉద్బోధించారు.

స్వీప్ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు, ప్రచార కార్యక్రమాన్ని ఉధృతం చేసేందుకు గాను ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్లను శనివారం తన ఛాంబర్లో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ గొడపత్రికలను అన్ని సచివాలయాల్లో, ఆర్టీసి బస్సుల్లో, గ్రామాల్లో అంటించి ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్వో ఎస్డి అనిత, స్వీప్ నోడల్ అధికారి, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎన్నికలలో వైసిపిని చిత్తుగా ఓడించండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైసిపి అరాచక పాలన వలన రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని ప్రజలపై పన్నులు వేసి వైసిపిని చిత్తుగా ఓడించాలని తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. అమూల్యమైన ఓట్లు తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులు జనసేన అసెంబ్లీ అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ గ్లాసు గుర్తుపై , బిజెపి తరపున పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్ కమలం గుర్తుపై వేయాలని కోరారు. ఉమ్మడి అభ్యర్థులకు ఓటేస్తే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధిని సాధిస్తామన్నారు. పార్టీ నాయకులు ఇంటింటా ప్రచార కార్యక్రమం తో పాటు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చదరం నూకయ్య వీధి కొణతాల జగ్గప్పల స్వామి వీధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్ల గణేష్ మల్ల రామకృష్ణ పిలా రమణారావు మల్ల మోహన్ దాడి వీర వెంకట అప్పారావు మల్ల జగదీష్ కొణతాల త్రినాధ్ దాడి వాసు మద్దాల శ్రీనివాసరావు ఆళ్ల గోవిందా బోడ్డెడ రాజు మద్దాల వరహ పెతకంశెట్టి కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడిగా కలసి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి






**పాడేరు, (విశాఖ సమాచారమ్):** బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి గా కలసి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ని గద్దె దించాలని పాడేరు అసెంబ్లీ టీడీపీ ఇంచార్జీ పాడేరు కూటమి అభ్యర్థి గిడ్డి ఈశ్వరి పిలుపునిచ్చారు, శుక్రవారం పాడేరు కుమ్మరి పుట్ ఆమె స్వగృహంలో ప్రత్యేక వేదిక వద్ద బీజేపీ,టీడీపీ జనసేన ఉమ్మడి ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి ధ్యేయం గా ఉమ్మడి ఎన్ డి ఏ ప్రభుత్వం రావడానికి ఉమ్మడి ప్రణాలికను రూపొందించి ముందుకు సాగుదాం రాష్ట్రానికి రాజధాని లేదు,రాష్ట్రంలో సర్పంచ్ లకు అధికారం లేదు అభివృద్ధి లేదు,నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేదు ఎస్సి ఎస్టీ సబ్ ప్లాన్ నిదులు లేవు,ఇసుక మాఫియా, మద్యం మాఫియా,గంజాయి మాఫియాతో రాష్ట్రాన్ని దోచుకున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం వచ్చిందని మే 13 న జరిగే ఎన్నికల్లో వైసీపీ ని సాగనంపాలి అని ఆమె పిలుపునిచ్చారు, ఉమ్మడి ప్రభుత్వం వస్తే సూపర్ 6 పథకాలు అమలు చేస్తాము అని తెలిపారు, మూడు పార్టీలు సమన్వయం తో ఎన్నికల్లో ప్రతీ బూత్ లో కార్యకర్తలు కమలం, సైకిల్ గుర్తుకు ఓటు వేసేలా టీడీపీ బీజేపీ జనసేన కార్యకర్తలు కృషి చేయాలని ఆమె కోరారు, ఈ కార్యక్రమంలో జనసేన ఆరకు పార్లమెంట్ ఇంచార్జీ గంగులయ్య ,టీడీపీ సీనియర్ నాయకులు బొర్రా నాగ రాజు,టీడీపీ మాజీ పాడేరు ఎంపీపీ బొర్రా విజయరాణి, టీడీపి మాజీ జి సి సి చైర్మన్ ప్రసాద్, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు, బీజేపీ పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణా రావు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, ఐదు మండలాల మండల టీడీపీ, బీజేపీ, జనసేన అధ్యక్షులు ,టీడీపీ సర్పంచ్ లు ఎంపీటీసీలు,హాజరయ్యారు,ఈ సందర్భంగా పలువురు సర్పంచ్ లు ఎంపీటీసీలు టీడీపీ లో గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో బారీ గా చేరారు, అధిక సంఖ్యలో బిజెపి టీడీపీ,జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన తీర్థం పుచ్చుకున్న వైసిపి నాయకులు



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గములో గల రాంబిల్లి మండల వైస్ ఎంపిపి దంపతులు కోటాపు లక్ష్మి, ఆమె భర్త మాజీ సర్పంచ్ వడ్డీ కాసులు తన అనుచరులతో సుమారు 20 కుటుంబాలతో కలిసి శుక్రవారం నాడు ఎన్డీయే కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్,బిజెపి ఎంపీ అభ్యర్థి సోదరులు సీఎం రమేష్,జనసేన ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ ల సమక్షంలో జనసేన పార్టీలోకి చేరారు. వీరందరికీ విజయ్ కుమార్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాంబిల్లి మండల టిడిపి అధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు, జనసేన మండల అధ్యక్షులు పప్పల నూకన్న దొర,జనసేన పార్టీ నాయకులు సుందరపు సత్యనారాయణ, బయలుపూడి శ్రీ రామదాసు, డి ఎస్ ఎన్ రాజు,టిడిపి, జనసేన పార్టీ వీర మహిళలు దళ్ళమ్మ దేవి, మోటూరు శ్రీవాణి, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అరాచక పాలన అంతానికి కూటమి పంతం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైసీపీ అరాచక పాలన అంతానికి ఎన్డీఏ కూటమి పంతం పట్టిందని విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి గణబాబు అన్నారు. నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఈ మేరకు ఆయన శనివారం కరపత్రం విడుదల చేశారు. విషపూరితమైన మద్యంతో 35 లక్షల మంది ప్రజల ఆరోగ్యాన్ని జగన్ పాడు చేసినట్లు విమర్శించారు. వైసీపీ పాలనలో పది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచినట్లు పేర్కొన్నారు.వై సి పి మేనిఫెస్టో పాత చింతకాయ పచ్చడి అని దుయ్యబట్టారు.నెరవేరని ప్రత్యేక హోదా, మద్యపాన నిషేధం, మెగా డీఎస్సీ, ప్రజల నెత్తిని గుదిబండగా నిత్యవసరాల విద్యుత్ బిల్లుల చార్జీలు పెంపు ఎం ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారో చెప్పాలి అని విమర్శించారు.

## మీకు ప్రజల కంటే రాజకీయ ప్రయోజనాలే ఎక్కువయ్యాయి




న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: జైలులో ఉన్నప్పటికీ సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయకపోవటం వల్ల, మరొకరు ఆ బాధ్యతలు స్వీకరించకపోవటం వల్ల ఢిల్లీలో పాలన స్తంభించిపోతోందన్న అర్థం వచ్చేలా వ్యాఖ్యలు చేసింది. ఓ స్వచ్ఛందసంస్థ దాఖలు చేసిన పిల్‌పై కోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. పుస్తకాల పంపిణీకి సీఎం ఆమోదం అవసరమని, కానీ, ఆయన జైలులో ఉన్నారని ఢిల్లీ ప్రభుత్వ న్యాయవాది చెప్పటంతో ధర్మాసనం తీవ్రంగా స్పందించింది.

విద్యార్థుల, ప్రజల ప్రయోజనాల కన్నా తన వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలకే కేజ్రీవాల్ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడింది. దేశ ప్రయోజనాలే అత్యంత ముఖ్యమైనవని ఇప్పటివరకూ తాము సంయమనంతో చెబుతూ వచ్చామని, కానీ ఇది తప్పని రుజువవుతోందని.. సోమవారం దీనిపై ఆదేశాలు జారీ చేస్తామని తెలిపింది.

## నేడు ఆర్.కె. బీచ్ లో 5కె ఓటరు చైతన్య ర్యాలీ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయం 6.00 గంటలకు ఆర్.కె. బీచ్ లో సుమారు ఐదు వేల మందిని భాగస్వామ్యం చేస్తూ 5కె రన్ ఫర్ ఓట్ అనే పేరుతో ఓటరు చైతన్య ర్యాలీని నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక స్వచ్ఛంద సంస్థల సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగుల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఆర్.కె. బీచ్ లోని విశ్వప్రియ ఫంక్షన్ హాలు నుంచి పామ్ బీచ్ వరకు సాగుతుందని సంబంధిత విభాగాల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఓటర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేయాలని ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

## ఉద్యోగ రిత్యా ప్రజా జీవనం ఆరోగ్య శైలి సామాజిక బాధ్యత నేర్చుకున్నాను



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆరోగ్యమే మహాభాగ్యమని, వైద్యారోగ్య శాఖ లో పని చేయడం తన అదృష్టమని పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బగాది. జగన్నాథరావు హితవు పలికారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఆరోగ్య కార్యాలయం నుండి మాట్లాడుతూ వృత్తిరీత్యా తన అనుభవం యొక్క పరిజ్ఞానంతో ప్రజల నుద్దేశించి కొన్ని ఆరోగ్య సూచనలు, సలహాలు ఇచ్చారు. పుట్టినప్పటి నుండి వృద్ధాప్యం వరకు మన చుట్టూ ఉన్న పరిసరాలు, కాలానుగుణ వ్యాదులు, ఆహారపు అలవాట్లు,జీవన శైలి, కుటుంబ, ఆర్థిక, సామాజిక, మానసిక పరిస్థితులు తదితర అంశాల ప్రభావం మన ఆరోగ్యంపై ఉంటుందన్నారు. అయినప్పటికీ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని అది మనం చూపే శ్రద్ధ పై ఆధారపడి ఉంటుందన్నారు. మనిషి ఆరోగ్య స్థితి చాలావరకు స్వయంగా తానే తెలుసుకోవచ్చని, ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా వాటి లక్షణాలు ప్రస్ఫుటమవుతాయని కనుక జాప్యం చేయకుండా వెంటనే అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది ని సంప్రదించి ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఇలా ప్రారంభంలోనే చికిత్స పొందడం వల్ల వ్యాధి తీవ్రత చెందకుండా ఉంటుందన్నారు. బిడ్డ పుట్టినప్పటి నుండి వేయాల్సిన అన్ని టీకాలు వేయించడం, ఎదుగుదల క్రమంలో పోషకాహార లోపం లేకుండా చూసుకోవడం అత్యవసరమన్నారు. కౌమార, యవ్వన దశల్లో రక్తహీనతకు గురవకుండా చూసుకోవాలన్నారు. మధ్యవయస్కుల నుండి దీర్ఘకాలిక రోగాలు తలెత్తే అవకాశాలు ఉన్నందున క్రమబద్ధీకరమైన ఆహారపు అలవాట్లు, జీవన శైలి ఉండాలని ఎప్పటికప్పుడు ఆరోగ్య తనిఖీలు చేయించుకొని, వైద్యుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. వృద్ధాప్యానికి చేరువయ్యే కొద్దీ జీర్ణవ్యవస్థ పై ఒత్తిడి లేకుండా ఆహార నియమాలు ఉండాలన్నారు. టెక్నాలజీ తో కూడిన జీవన విధానం ,మారుతున్న వాతావరణ పరిస్థితులు ఉంటున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ వారి ఆరోగ్యం పై కొంత శ్రద్ధ చూపాలని, ఆరోగ్య సమస్యలు ప్రారంభంలోనే గుర్తిస్తే కొద్ది కాల వ్యవధిలోనే నయం చేయవచ్చని తద్వారా ప్రజలు వారి వారి వృతుల రిత్యా అవరోధాలు లేకుండా ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఆరోగ్యంగా ఉంటూ వారి జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు.

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న యువత

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పశ్చిమ నియోజకవర్గం 62 వార్డు కు చెందిన పలువురు యువత వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ వార్డు యూత్ అధ్యక్షులు దర్శిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్ ఏ డి పార్టీ కార్యాలయంలో వైసీపీలోకి చేరిన యువతకు పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరినట్టు యువత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆడారి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు ఉంటుందని, పార్టీ విజయానికి కృషి చెయ్యాలని కోరారు. నియోజకవర్గంలో గత 18 నెలలుగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ఓటును అభ్యర్థించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమం తెలియజేయాలని సూచించారు.

**ఎమ్మెల్యే గా ఆడారి ని గెలిపించండి: ఆడారి మాలతి**

పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ని గెలిపించి అభివృద్ధి కోరుకోవాలని ఆడారి సతీమణి మాలతి కోరారు. పశ్చిమ నియోజకవర్గం పరిధి 90వ వార్డు వినోద్ నగర్ ప్రాంతంలో వార్డ్ అధ్యక్షులు నమ్మి శ్రీను, వార్డు ఇంచార్జ్ చుక్కా ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో, కో అబ్జర్వర్ పేడాడ రమణి కుమారితో కలిసి ఆమె ఇంటింట ప్రచారం నిర్వహించారు. వార్డులోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా కలియ తిరిగిన ఆమె, ఓటర్లకు కరపత్రాలను అందించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో గత 18 నెలలుగా ఆడారి ఆనంద్ కుమార్ అనేక అభివృద్ధి పనులు చేపట్టారని, ఎమ్మెల్యే గా గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఒక్కసారి అవకాశం కల్పించి, అభివృద్ధిని కోరుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వంలో అనేకమందికి లబ్ధి చేకూరిందని అన్నారు. ప్రచార కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంసీఎంసీని సందర్శించిన ట్రైనీ కలెక్టర్ హెచ్.ఎస్.భావన



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణలో భాగంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమాచార కేంద్రం, ఎంసీఎంసీని కాకినాడ జిల్లాకు నియమితులైన శిక్షణ కలెక్టర్ హెచ్.ఎస్.భావన శనివారం సందర్శించారు.

ఈ సందర్భంగా మీడియా సర్టిఫికేషన్, మీడియా మోనిటరింగ్ కమిటీ పనితీరు, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఇస్తున్న ప్రచారం అనుమతులు రాజకీయ పార్టీ, అభ్యర్థు వారిగా ఎన్ని అనుమతులు మంజూరి చేశారు వాటి వివరాలను తదిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్నికలపై వివిధ దినపత్రికల్లో ప్రచురితమైన వార్తల వివరాలు ఆరా తీశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఇప్పటివరకు ప్రచురించిన ప్రకటనలు వాటి ఖర్చుల వివరాలు సంబంధిత రిటర్నింగ్, వ్యయ బృందాలకు పంపించిన వివరాలు తదితర అంశాలను ట్రైనీ కలెక్టర్ పరిశీలించారు. ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే అడ్వర్టైజ్మెంట్లే కాకుండా సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలో పై కూడా ట్రైనింగ్ కలెక్టర్ అడిగి తెలుసుకుని వాటిని పరిశీలించారు. సమాచార కేంద్రం, ఎంసీఎంసీలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది విధులను సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జున.. ట్రైనీ కలెక్టర్ కు ఈ సందర్భంగా వివరించారు. అనంతరం ఇప్పటివరకు ఎంసీఎంసీ ద్వారా ప్రీ సర్టిఫికేషన్ లో కొన్నిటిని ట్రైనింగ్ కలెక్టర్ తిలకించారు. ప్రీ సర్టిఫికేషన్ లో ఏమైనా అభ్యంతరకర దృశ్యాలు, పదాలు ఉన్నట్లయితే వాటి పై తీసుకుంటున్న చర్యలను ట్రైనీ కలెక్టర్ పరిశీలించారు. అభ్యంతరకర దృశ్యాలు, వాటిని తొలగించేందుకు ఎంసీఎంసీ బృందం తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మీడియా సమాచార కేంద్రంలో ఏర్పాటు చేసిన ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సమాచారం.. సమాచార శాఖ అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో సమాచార శాఖ డీడీ డీ.నాగార్జున, కూడా వి సి, ఎం సి ఎం సి మెంబర్ కృష్ణ మూర్తి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ సీ. బాబురావు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవినోదంలో రెండో రోజు గణితంలో గమ్మత్తులు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** గణితంలో గమ్మత్తులు పాఠశాల విద్యాశాఖ మరియు విబివిఆర్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్.ఎస్.ఎన్ చారిటీసు ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వేసవినోదం రెండో రోజు కార్యక్రమం గణితం లో గమ్మత్తులు అనే విషయం పైన నిర్వహించారు.

ప్రముఖ గణితావధాని, గణిత ఉపాధ్యాయుడు పి.రవిశంకర్ పిల్లల్లో గణితం పట్ల ఉన్న భయాన్ని గణిత ఆటలు, పాటలు, ఫజిల్స్, సులభగణిత విధానాల బోధనతో పోగొట్టారు. నూతన పాఠ్య పుస్తకాల గణిత సిలబస్ ఆధారంగా 10వ తరగతి విద్యార్థులకు గణిత భావాలను సమస్య సాధనను గణిత సూత్రాలు నిర్మాణాలను ఎలా సులభంగా నేర్చుకోవాలో వివరించారు. నాలుగో తరగతి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు పప్పెట్రీ పై పిల్లి



గోవిందరాజులు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు వివిధ జంతువుల పప్పెట్లలను తయారు చేయించారు. పప్పెట్లలతో బోధన చేయు విధానం వివరించారు. పదవ తరగతి విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకం ఆధారంగా ప్రణాళికను, విషయములను, సులభంగా పటాలు గీయటాన్ని జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వి.ఎస్.వి రమణమూర్తి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.ఎస్ సుబ్రహ్మణ్యం ,, వేసవివినోదం కన్వీనర్ కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రోడ్ ప్రమాదంలో గాయపడిన వార్డ్ కౌన్సిలర్‌ను పరామర్శించిన టీడిపి నాయకులు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన పార్వతీపురం పట్టణానికి చెందిన ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్, టిడిపి నాయకుడు నారాయణరావును శనివారం ఎన్డీఏ కూటమి బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి బేబీ నాయన, పార్వతిపురం ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయచంద్ర జనసేన నాయకులు పాలూరు బాబు పరామర్శించారు. వారితో పాటు తెలుగుదేశం నాయకులు, జనసేన, బి జె పి నాయకులు పాల్గొన్నారు.

## కారు పల్టీలు కొట్టి, చెట్టుపై ఇరుక్కుపోయి: రోడ్డు ప్రమాదంలో ముగ్గురు భారతీయులు మృతి



అమెరికాలోని సౌత్ కరోలినాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు భారతీయ మహిళలు దుర్మరణం పాలయ్యారు. వారంతా గుజరాత్‌లోని ఆనంద్ జిల్లాకు చెందిన వారని స్థానిక అధికారులు తెలిపారు. మృతుల పేర్లు రేఖాబెన్ పటేల్, సంగీతాబెన్ పటేల్, మనీశాబెన్ పటేల్.

"వారు ప్రయాణిస్తున్న వాహనం పరిమితికి మించిన వేగంతో ప్రయాణించినట్లు తెలుస్తోంది. ఇంత వేగంతో ప్రయాణించడం చాలా అరుదుగా చూస్తాం" అని అధికారులు తెలిపారు. దాని వల్ల అదుపుతప్పిన ఎస్‌యూవీ.. రహదారిపై 4-6 వరుసలు పల్టీ కొడుతూ చెట్లపైకి ఎగిరిపడి, ఇరుక్కుపోయింది. ఆ సమయంలో గాల్లోకి 20 అడుగుల ఎత్తుకు లేచినట్లు తెలుస్తోంది. దీనిపై వెంటనే సమాచారం అందుకున్న అత్యవసర సిబ్బంది సహాయక చర్యలు చేట్టారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఒక వ్యక్తిని ఆసుపత్రికి తరలించినట్టు సమాచారం.

## బిసిటీ-కెవికే ఆధ్వర్యంలో పశు వైద్య దినోత్సవం




**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో రజాల గ్రామ హరిజన కాలనీలో శనివారం నాడు ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని బిసిటీ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేవికే పశు వైద్య శాస్త్రవేత్త డా. విజయ రాజ్ఞి మాట్లాడుతూ పశువైద్య దినోత్సవ ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వివరిస్తూ ప్రజలు, పశువుల ఆరోగ్యాన్ని కాపాడ్డంలో పశు వైద్యుని పాత్ర ఎంతో ఉందని, జంతువుల నుండి మనుషులకు సోకే అనేక రోగాలకు అడ్డుకట్ట వేసేది పశు వైద్యులు అని, ప్రపంచాన్ని భయపెట్టిన కరోనాకి టీకా కనుకున్నది ఒక పశు వైద్యుడని, వారి కృషి ఎంతో ప్రశంసనీయం అన్నారు.. అలాగే కేవికే సీనియర్ శాస్త్రవేత్త డా.శైలజ కుర్రా పశువులు పెంచే రైతులకు బిసిటి కేవికే చేసే సేవలు వివరించారు.అనంతరం గ్రామంలో నట్టల నివారణా కార్యక్రమం నిర్వహించి 100కు పైగా పశువులకు మందులు వేశారు. ఈ కార్యక్రమములో 40 మంది రైతులు, బిసిటి కమ్యూనిటీ ఆర్గనైజర్లు పి. ఎ నాయుడు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## 30న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 30వ తేదీన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని, ఒకటి నుంచి ఏడు వరకు గల స్థాయీ సంఘాల సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఎం. పోలినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి తేదీ 30-4-2024న జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10-00 నుంచి 12-00 గంటల వరకు ఒకటి నుంచి ఏడో స్థాయీ సంఘాల సమావేశాలు, మధ్యాహ్నం 2-00 గంటల నుంచి సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జె. సుభద్ర అధ్యక్షతన నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో ఎం. పోలినాయుడు ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10-00 గంటలకు రెండు ఐదో స్థాయీ సంఘాల సమావేశాలు, ఉదయం 11-00 గంటలకు నాలుగు, మూడో స్థాయి సంఘ సమావేశాలు, అదే విధంగా మధ్యాహ్నం 12-00 గంటలకు ఒకటి , ఆరు, ఏడో స్థాయి సంఘ సమావేశాలు జరుగనున్న నేపథ్యంలో సభ్యులందరూ హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

# ఎన్నికల నిబంధనలు పక్కాగా అమలు చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో అన్ని స్థాయిలలో ఎన్నికల నిబంధనలు పక్కాగా అమలు చేయాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు దల్జీత్ సింగ్ మంగత్ రాజకీయ పార్టీలు, అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రిటర్నింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పూర్తి పారదర్శకంగా ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ జరిపేందుకు కృషి చేయాలన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ లకు నిరహిస్తున్న సాధారణ ఎన్నికలలో ఓటర్లు ఉత్సాహంగా నిర్భయంగా ఎక్కువ శాతం పోలింగ్ లోపాల్గొనేలా రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. పార్టీలన్నీ బిఎల్ఏలను శతశాతం నియమించాలని, అవసరమైన చోట్ల తమ ఏంజెట్లను ఏర్పాటు చేసినట్లయితే జిల్లా యంత్రాంగానికి మరింత నిబద్ధత కలుగుతుందన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన చర్యల పై సలహాలు, సూచనలు తెలియజేయాలన్నారు. వివిధ విభాగాలు నిర్వహిస్తున్న పనులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, వీవీపాట్లపైన ఏమైనా సందేహాలుంటే చెప్పాలన్నారు. నగదు తనిఖీలలో భాగంగా బ్యాంకు వాహనాలు, అంబులెన్స్ లకు కూడా తనిఖీ చేయాలన్నారు. ప్రచారంలో శబ్ద కాలుష్యంపై లేవనెత్తిన అంశాన్ని పురస్కరించుకుని నిర్దేశిత పరిమాణం 80 డెసిబల్స్ కంటే ఎక్కువగా సౌండ్ తో ముఖ్యంగా డి.జె. సౌండ్ ప్రచారవాహనాలను గమనించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ముందుగా జిల్లా కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి ఎన్నికల పరిశీలకులను పరిచయం చేశారు. జిల్లా స్వరూప స్వభవాలు, అసెంబ్లీ నియోజకవర్గాలు, ఓటర్ల వివరాలను నిబంధనల అతిక్రమణలపై చేపట్టిన చర్యలను గూర్చి వివరించారు. జిల్లాలో ఒక పార్లమెంటు, 6 అసెంబ్లీ నియోజకవర్గాలు ఒక ఉమ్మడి నియోజకవర్గం వున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు మాట్లాడుతూ ఇప్పటి వరకు మన జిల్లాకు 6గురు పరిశీలకులు వచ్చినట్లు చెప్పారు. జిల్లాలో 1529 పోలింగ్ కేంద్రాలు, మొత్తం ఓటర్లు 12,89,371 మంది వారిలో పురుషులు 6,27,321 మంది, స్త్రీలు 6,62,022 మంది కాగా 28 మంది థర్డ్ జండర్ వున్నారని, కొత్తగా ఓటుహక్కు పొందినవారు 34,112 మంది ఉన్నట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, దుర్భల ప్రాంతాల పోలింగ్ కేంద్రాలు, పూర్తి సౌకర్యాలపై తీసుకున్న చర్యలను చెప్పారు. జిల్లా పోలీసు సూపరింటెండింట్ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఏర్పాటు చేసిన పోలీసు చెక్ పోస్టులు ఇప్పటి వరకు పట్టుబడిన అక్రమ మద్యం, గంజాయి, మత్తు పదార్థాలను గూర్చి తెలిపారు. అనంతరం పరిశీలకులు ఎన్నికల విభాగాలైన కమాండ్ కంట్రోల్ రూమ్, ఎంసిఎంసి, ఎంసిసి వీడియో వీవింగ్, మీడియా విభాగాలను పరిశీలించారు.

ఈ సమావేశంలో జనరల్ అబ్జర్వర్ డాక్టర్ రాకేష్ కుమార్ కె.మోహన్ ఎం. దహికర్ జాయంట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీవోలు ఎ.చిన్నికృష్ణ, హెచ్.వి. జయరామ్, అసెంబ్లీల రిటర్నింగ్ అధికారులు కె.గీతాంజలి, బి.వి. సత్యవాణి, కె.మనోరమ, వి.శేషశైలజ, ఎస్.డి.సి. సుబ్బలక్ష్మి, ఎన్నికల విభాగాల నోడల్ అధికారులు వి. ప్రసాదు, సత్యనారాయణ, జివి లక్ష్మి, డియంఅండ్ హెచ్ వో డాక్టర్ ఏ హేమంత్, సిపివో జి.రామారావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బి. తాతయ్యబాబు (టిడిపి) జి.చిన్నారావు (బిఎస్ పి), కె.హరనాధబాబు (అమ్ఆద్మీ), అల్లురాజు (సిపియం) గొర్లె సూరిబాబు (వైసిపి) గంటా శ్రీరామ్ (సిపియం) వి.రమేష్ (బి.జె.పి.), తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.టి. బృందాల పనితీరును పరిశీలించిన వ్యయ పరిశీలకులు రెంగరాజన్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎస్.ఎస్.టి. (స్టాటస్టికల్ సర్వేయలెన్స్ టీంల) బృందాల పనితీరును విశాఖ పట్టణం పార్లమెంటు నియోజకవర్గ వ్యయ పరిశీలకులు రెంగరాజన్ పరిశీలించారు. శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన ఎస్.ఎస్.టి. బృందాలు చేపడుతున్న చర్యలను గమనించారు. ఈ క్రమంలో అధికారులకు పలు సూచనలు చేశారు. విధి నిర్వహణలో అనుసరించాల్సిన విధానాలపై దిశానిర్దేశం చేశారు. అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల కమిషన్ రూపొందించిన రూల్ బుక్ ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు. సాధారణ పౌరుల పట్ల గౌరవప్రదంగా ఉండాలని.. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విశాఖ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అప్రమత్తంగా ఉండాలని వ్యయ పరిశీలకులు రెంగరాజన్ సూచించారు.

ఆయన వెంట సమన్వయకర్త, ఇండస్ట్రీస్ జేడీ సీహెచ్. గణపతి, ఇతర అధికారులు ఉన్నారు.

# నేడు శంకరమఠంలో కంచివిశ్వవిద్యాలయం ప్రవేశాలపై అవగాహన సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కంచికామకోటి ఘటికస్థానం, కాంచీపురం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీ కంచి కామకోటి ఘటిక స్థానం వారి సారథ్యంలో శ్రీ చంద్ర శేఖర విశ్వ మహా విద్యాలయ ఉపకులపతి డాక్టర్ జె శ్రీనివాస్ మాట్లాడుతూ కంచికామకోటి పీఠాధిపతులు, జగద్గురువులు శ్రీశ్రీశ్రీ శంకర విజేయేంద్ర సరస్వతీ స్వామి వారి దివ్య ఆశీస్సులతో కంచి కామకోటి ఘటికస్థానం 7 సంవత్సరాల వయస్సు లేదా 5 వ తరగతి నుండి ఇంటర్, డిగ్రీ వరకు బ్రాహ్మణ విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత విద్య, ఉచిత హాస్టల్ కల్పిస్తూ ప్రతీరోజూ ఒక పూట ఆంగ్ల విద్య, ఒక పూట విద్యార్థికి అవసరమైన వేదము/ స్మార్తము/ ఆగమము, విద్యార్థినులకు తత్సంబంధిత తరగతిలో ఆంగ్లవిద్యతో భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు , ఆచార వ్యవహారాలు వంటివి బోధిస్తారని తెలిపారు.ఈ సాంప్రదాయ ఇంటీగ్రేటెడ్ పాఠశాలల గురించి ఉత్తరాంధ్రలోని బ్రాహ్మణ్యానికి అవగాహన కోసం బ్రాహ్మణ విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ బ్రాహ్మణ సంఘ నాయకులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల యావత్ బ్రాహ్మణులు ఈ సదావకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమం విశాఖపట్నంలో శ్ర కంచికామకోటి శంకర మఠంలో తేదీ 28-4-2024. ఆదివారం సమయం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు డాక్టర్ టి.రవిరాజు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా కాంచిపురం శ్రీ చంద్రశేఖర విశ్వ మహా విద్యాలయం వైస్ ఛాన్సలర్ బ్రహ్మశ్రీ డాక్టర్ గుళ్లపల్లి శ్రీనివాస్ హాజరై అవగాహన కల్పిస్తారని తెలిపారు.ఈ అవకాశాన్ని ఉత్తరాంధ్రలోని ప్రతీ బ్రాహ్మణ విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. మీడియా సమావేశంలో యూనివర్సిటీ డీన్ రమణ, ఘటికా స్థానం చీఫ్ కో ఆర్డినేటర్ యామిజాల నరసింహ మూర్తి పాల్గొన్నారు.

# విధ్వంస పాలనకు చరమగీతం పాడాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయచంద్ర, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపు రెడ్డి శ్రీనివాస్ రావు జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి పాలూరు బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ వచ్చిన ఐదు సంవత్సరాలలో, ఒక విధ్వంసం పాలన కొనసాగింది. ఈ విద్వాంస పాలనలో ఏమి ఒరిగిందంటే బీసీలకు అన్యాయం, దళితులపై దాడులు, గిరిజనులు పై విపరీతమైన వివక్ష వాళ్లకి చట్ట బద్ధంగా రావాల్సిన పథకాలు అన్నింటినీ తుడిచి వేయగా, మరి ముఖ్యంగా, సామాన్య ప్రజలు బ్రతక లేని విధంగా నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానికి ఎక్కించారు, కరెంటు ఛార్జీలు 9 సార్లు పెంచి ప్రజలపై భారం నెట్టి వేశారు, ఒక వైపు సంక్షేమం అంటూ, జగన్ రాష్ట్రాన్ని తోచిన విధానం చూస్తుంటే ప్రపంచంలో హార్దిక వెత్తలు ముఖం పై వేసుపెట్టుకొనే పరిస్థితి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్ని నిధులు ఇచ్చిన కానీ గాడిలో పెట్టడం కష్టమని రాష్ట్రంలో పలువురు ప్రముఖులు విశ్లేషణ, తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి కూటమి లో ఉండటంతో, వైసిపి చేసిన అకృత్యాలును, అగత్యాలును ఎన్డిఎ కూటమి ఎండ కడుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కానీ, విభజన నవ్యంధ్ర ప్రదేశ్ లో కానీ, రాజకీయ చరిత్రలో గత ఐదు సంవత్సరాల్లో జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత నుండి, నేటి వరకు చీకటి రోజులుగా ప్రజలు భావిస్తున్నారు. తెలుగుదేశం జనసేన బిజెపి ఈ కూటమి కి ప్రజలు ప్రభంజనం లా స్వచ్ఛందంగా ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. జగన్ అరాచక పరిపాలన మీద, వాళ్లు చేసిన భూకబ్జాలు మీద, వాళ్లు చేసిన దోపిడీ దౌర్జన్యాలు, ఎన్డిఎ ఛార్జి షీట్ పెట్టడం జరిగింది. మూడు పార్టీల శక్తిని నిరూపించి తీరుతాం, ప్రజలు వైయస్సార్ పార్టీ మట్టిలో కలపడం ఖాయమని, మీరు ఎంత డబ్బు ఖర్చు చేసిన ప్రజలు ఓటు తో బుద్ధి చెబుతారని, వైసిపిని ఇంటికి పంపడం ఖాయమని, ఉమ్మడి ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో, జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ జి క్రియేషన్స్ చిత్ర బ్యానర్ పై డైరెక్టర్ రాము గుడివాడ ఆధ్వర్యంలో కొత్త సినిమా పోస్టల్ ఆవిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గాజువాక ఎస్టిబి ఎల్ హెూటల్ మీడియా సమావేశం ఏర్పాటు చేసారు

ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా డైరెక్టర్ మరియు నిర్మాత రాము గుడివాడ, తెలుగు మా మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాప అధ్యక్షులు పూతి వెంకటరెడ్డి, సీనియర్ పాత్రికేయులు ఎం వీరాంజనేయులు, మహిళా పాత్రికేయురాలు శిరీష బద్ది, హీరోగా నటిస్తున్న శ్రీరామ్, మరియు చందు, మరి ఒక క్యారెట్ ఆర్టిస్ట్ మురళి. హాజరైయ్యారు. ఈ సినిమా డైరెక్టర్ రాము మాట్లాడుతూ కొత్త నటీనటులను ఎంపీక చేయడం జరుగుతుందన్నారు.

విశాఖ పరిసర ప్రాంతాల్లో ఈ చిత్రం యొక్క షూటింగ్ జరుగునని తెలిపారు రాము గుడివాడ క్రిస్టియన్ బేనర్ పై డైరెక్టర్ రాము అధర్యంలో కొత్త సినిమా పోస్టల్ ప్రారంభం. దర్శకుడు గుడివాడ రాము వృత్తిపరంగా న్యాయవాది ఆయన 1998 నుండి తెలుగు సినీ పరిశ్రమలో గోస్ట్ మూవీస్ రైటర్ గా అసిస్టెంట్ డైరెక్టర్ గా చాలా సినిమాలకు పనిచేశారు దర్శకుడుగా వీరు, కే దగ్గర మెలికలు నేర్చుకొని ఇప్పుడు స్వయంగా ఆర్.జీ క్రియేషన్స్ అనే చిత్ర నిర్మాణ సంస్థను స్థాపించి సినిమా రంగంలోకి అడుగు పెట్టారు.

ఈ చిత్రానికి సంబంధించి ఆడిషన్స్ నిర్వహిస్తున్నారు నూతన నటీ నటులను ఎంపిక చేయడం జరుగుతుందని చిత్ర దర్శకుడు రాము గుడివాడ తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన నూతన నటినటులతో ప్రొడక్షన్ నెంబర్:1 చిత్రాన్ని నిర్మించడం జరుగుతుందని షూటింగ్ అంత విశాఖ పరిసర ప్రాంతంలోని జరుగుతుందని దర్శకుడు రాము గుడివాడ తెలిపారు. లవ్ అండ్ కామెడీ యాక్షన్ ఎంటర్టైనర్ గా సినిమా ఉంటుందని సింగిల్ షెడ్యూల్లో 30 రోజుల్లో సినిమాని పూర్తి చేస్తామని, అలాగే తన ప్రొడక్షన్ నెంబర్:2 చిత్రాన్ని కూడా త్వరలో ప్రారంభిస్తామని లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా 60% వాస్తవ సంఘటనలు ఆధారంగా సినిమా ఉంటుందని దర్శకుడు రాము గుడివాడ తెలిపారు.

ఎంపిక చేసిన నటీనటులకు వర్క్ షాప్ ఉంటుందని ఈ రెండు చిత్రాలు కథ ,స్క్రీన్ ప్లే, సంగీతం, ఆటలు, పాటలు,నిర్మాత, దర్శకత్వంతోనే నిర్వహిస్తున్నట్లు దర్శకుడు రాము గుడివాడ తెలిపారు.

కళాకారుల దగ్గరుండి ఎటువంటి రుసుము గాని లావాదేవీలు చేయబోమని నిర్మాత డైరెక్టర్ అయిన రాము గుడివాడ వెల్లడించారు.


## మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

**ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718**

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్టాండ్ రైల్వేస్టేషన్లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు, (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

**24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.**

**వివరములకు సంప్రదించండి.**

**9393949345, 8247526179**


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 82472 17279, 97040 12820, 94937 77390 Maddilapalem : 99084 24231, Yelamanchili : 9441356676